JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ ది తెలుగు దినపత్రిక
JORDAR TELUGU DAILY
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం


JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ ది తెలుగు దినపత్రిక
JORDAR TELUGU DAILY
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

కరీంనగర్ | సంపుటి : 01 | సంచిక : 291 | ఆదివారం, నవంబర్ 08 2026 , | పేజీలు - 8 | వెల : 2/- | epaper.jordar.com

పాఠశాల నిధులపై ప్రైవేటు పెత్తనం.. స్పర్శ్‌తో కొత్త దందా!

■ నిధుల ఖర్చుపై ఆంక్షలు.. బిల్లుల మంజూరులో కమీషన్ల ఆరోపణలు

■ ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి భంగం.. ప్రభుత్వ విధానంపై తీవ్ర అసంతృప్తి



హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కోసం కేటాయించిన నిధుల వినియోగం ఇప్పుడు ఉపాధ్యాయులకు భారంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పారదర్శక ఆర్థిక లావాదేవీల పేరుతో అమల్లోకి తెచ్చిన స్పర్శ్ విధానం పాఠశాలల నిర్వహణను సులభతరం చేయాల్సింది పోయి, అనేక సమస్యలకు కారణమవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిధుల వినియోగంపై విధించిన ఆంక్షలు, ముందస్తు కొనుగోళ్ల నిబంధనలు, బిల్లుల మంజూరులో జాప్యం ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని కొందరు మధ్యవర్తులు, ఉద్యోగులు, విశ్రాంత ఉపాధ్యాయులు కమిషన్ల పేరుతో వ్యవహారాలు నడుపుతున్నారనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

ప్రాథమిక ఉపాధ్యాయులకు అధికారాలెక్కడ?

స్పర్శ్ విధానంలో నిధుల వినియోగానికి సంబంధించి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లేదా డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులకే అధికారం పరిమితం కావడంతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఇతర అధికా రులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాల నిర్వహణ బాధ్యతలు తమపై ఉన్నప్పటికీ, కనీస అవసరాల కోసం కూడా ఇతరుల చుట్టూ తిరగాల్సి రావడం ఉపాధ్యాయుల ఆత్మగౌ రవాన్ని దెబ్బతీస్తోందని అంటున్నారు. మరోవైపు కాంప్లెక్స్ స్థాయిలో కొనుగోలు కమిటీల ఏర్పాటు, ఖర్చుల నిర్ణయాలు, బిల్లుల ప్రక్రియలో నిబంధనలు పాటిస్తున్నాం అన్న అంశంపై కూడా స్పష్టత అవసరమని కోరుతున్నారు.

ముందుగా ఖర్చు చేయాలి.. తర్వాత బిల్లుల కోసం ఎదురుచూడాలి!

స్పర్శ్ విధానంలో వస్తువులను ముందుగానే కొనుగోలు చేసి, అనంతరం బిల్లులు సమర్పించాల్సి రావడం ప్రధానోపాధ్యాయులకు ఆర్థిక భారంగా మారుతోంది. పాఠశాల అవసరాల కోసం వేలాది, లక్షలాది రూపాయలను సొంతంగా సమకూర్చి ఖర్చు చేసే పరిస్థితి అందరికీ సాధ్యం కాదు. అప్పు చేసి కొనుగోళ్లు చేసినా, బిల్లుల మంజూరులో జాప్యం జరిగితే వడ్డీ భారం కూడా ఉపాధ్యాయులపైనే పడుతుంది. అంతేకాకుండా విద్యా సంవత్సరం పొడవునా అవసరమయ్యే నిధులను ఒకేసారి ఖర్చు చేయాల్సి వస్తే జాతీయ పండుగలు, పరీక్షలు, పాఠశాల వేడుకలు, ఇతర అత్యవసర కార్యక్రమాల నిర్వహణకు నిధుల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.

బిల్లుల ముసుగులో కమీషన్ల దందా?

హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాల్లో పాఠశాలల కొనుగోళ్ల పేరుతో కొందరు వ్యక్తులు కమీషన్ల వ్యవహారాలు నడుపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వాస్తవంగా వస్తువులు సరఫరా చేయకుండానే బిల్లులు సమకూర్చడం, కొనుగోళ్లకు సంబంధం లేని వ్యక్తులు బిల్లుల ప్రక్రియలో జోక్యం చేసుకోవడం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరగాలని ఉపాధ్యాయ వర్గాలు కోరుతున్నాయి. కోట్లాది రూపాయల నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రతి బిల్లుకు సంబంధించిన కొనుగోలు ఆధారాలు, సరఫరా వివరాలు, సంబంధిత సంస్థల లావాదేవీలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. కేవలం బిల్లులు సమర్పించినంత మాత్రాన కొనుగోలు జరిగినట్లు పరిగణించకుండా, వాస్తవ సరఫరాపై నిర్ధారణ చేపట్టాలి.

పాత విధానమే మేలంటున్న ఉపాధ్యాయులు

గతంలో పాఠశాల కమిటీ తీర్మానం ఆధారంగా చెక్కుల ద్వారా నిధులు ఉపసంహరించుకొని, అవసరమైనప్పుడు చీపుర్లు, ఫినాయిల్, హ్యాండ్‌వాష్, సబ్బులు, జిరాక్స్, కూలీ ఖర్చులు, ఆటో అద్దెలు వంటి నిర్వహణ అవసరాలకు వినియోగించే వెసులు బాటు ఉండేది. మార్చి 31 వరకు అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేసుకునే అవకాశం ఉండటంతో పాఠశాలల నిర్వహణ సులభంగా సాగేది. ఈ విధానాన్ని తిరిగి అమలు చేయాలని లేదా పాఠశాలలకు అవసరమైన వస్తువులను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి ప్రతి నెలా సరఫరా చేసే ప్రత్యామ్నాయ వ్యవస్థను తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

తక్షణ చర్యలు తీసుకోవాలి

స్పర్శ్ విధానంలో ఇప్పటికే కొనుగోళ్లు చేసిన పాఠశాలలకు సంబంధించి వాస్తవంగా సరఫరా అయిన వస్తువులను పరిశీలించి వాటిని పాఠశాలలకు అందేలా చర్యలు తీసుకోవాలి. అనుమానాస్పద బిల్లులకు సంబంధించిన చెల్లింపులను పరిశీలన పూర్తయ్యే వరకు నిలిపివేయాలి. కొనుగోళ్ల పేరుతో నిధుల దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఆధారాలతో విచారణ చేపట్టాలి. ఇంకా కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించని పాఠశాలలకు నిధుల వినియోగంలో వెసులుబాటు కల్పించి, గతంలో అమలులో ఉన్న చెక్కుల ద్వారా చెల్లింపుల విధానాన్ని పునరుద్ధరించాలి.పారదర్శకత పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయడం కాకుండా, పాఠశాలల అవసరాలకు అనుగుణంగా నిధుల వినియోగానికి స్వేచ్ఛ కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లక్ష్యమైతే ఉపాధ్యాయులపై ఆర్థిక భారం మోపే విధానాలకు స్వస్తి పలికి, మధ్యవర్తుల ప్రమేయం లేని పారదర్శక వ్యవస్థను అమలు చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

పౌరసరఫరాల అధికారుల అక్రమాలపై
విజిలెన్స్ విచారణ

■ ఫిర్యాదుదారుడి ఇంట్లో 3 గంటల పాటు వివరాల సేకరణ

■ ఆధారాలు పరిశీలించిన డీఎస్పీ వెంకటేశ్వర్లు బృందం



కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి):


తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా పౌరసరఫరాల అధికారుల తీరు, వారి అక్రమాలు మరియు బాధ్యతారాహిత్యంపై సమగ్ర విచారణ ప్రారంభమైంది. చెంజర్ల గ్రామానికి చెందిన బోళ్ళ వేణుగోపాల్ చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం ఆయన నివాసంలో సుదీర్ఘంగా విచారణ చేపట్టారు.కరీంనగర్‌లో జరిగిన ఈ విచారణలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. శనివారం మధ్యాహ్నం 12:00 గంటల నుండి 3:00 గంటల వరకు దాదాపు 3 గంటల పాటు ఫిర్యాదుదారుడైన వేణుగోపాల్‌తో మాట్లాడి, కేసు వివరాలను లోతుగా అడిగి తెలుసుకున్నారు.జిల్లా పౌర సరఫరాల అధికారి అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆయన సేకరించి సమర్పించిన ఆధారాలు, సంబంధిత పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదుకు సంబంధించిన ముఖ్యమైన ఆధారాలను సేకరించిన విజిలెన్స్ బృందం,వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి స్టేట్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు సమర్పించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు భారీ దరఖాస్తులు

– జిల్లాల వారీగా వివరాలివే

హైదరాబాద్ :

రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజరవర్గాల్లో ఓటు నమోదు కోసం మొత్తం 12,69,761 దరఖాస్తులు వచ్చా యి. 2021 ఎన్నికలకు సంబంధించి ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన దరఖా స్తులతో పోలిస్తే ఈసారి సంఖ్య పెరిగిం ది. గ్రాడ్యుయేట్ ఓటర్ల దరఖాస్తుల గడువు నిన్నటితో ముగిసింది. మహబూ బ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 5,99,394 దర ఖాస్తులు వరంగల్-ఖమ్మం-నల్గొండలో 6,70,367 ఫామ్ 18లు అందాయి.



ఈ నియోజకవర్గంలో జిల్లాలవారీగా వచ్చిన దరఖాస్తులు

గత గ్రాడ్యుయేట్ ఎన్నికలప్పుడు మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 5,76,462 దరఖాస్తులు రాగా వరంగల్-ఖమ్మం-నల్గొండలో 5,63,282 అప్లికేషన్లు వచ్చాయి. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 1,51,596 దరఖాస్తులు రాగా అతితక్కువగా నారాయణ పేట జిల్లాలో 20,087 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.ఇక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 1,41,808, హైదరాబాద్‌లో 1,04,349, వికారాబాద్ జిల్లాలో 40,147, మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 45,611, నాగర్‌కర్నూలులో 43,667, వనపర్తి జిల్లాలో 29,155, జోగులాంబ గద్వాల జిల్లా నుంచి 22,974 పట్టభద్రులు ఓటు కోసం దరఖాస్తు చేశారు.

సిద్దిపేట జిల్లాలో అత్యల్ప దరఖాస్తులు

వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 1,14,525 దరఖాస్తులు రాగా సిద్ధిపేట జిల్లా నుంచి కేవలం 7,329 అప్లికేషన్లు మాత్రమే అందాయి. సూర్యాపేట జిల్లాలో 73,990, యాదాద్రి భువనగిరిలో 49,789, జనగామ జిల్లాలో 35,418, మహబూబాబాద్‌లో 53,718, వరంగల్ జిల్లాలో 66,957, హనుమకొండలో 68,056, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 17,907, ములుగు జిల్లాలో 15,337, భద్రాద్రి కొత్తగూడెంలో 57,370 దరఖాస్తులు వచ్చాయి. ఈ నియోజకవర్గంలో నల్గొండ తర్వాత ఖమ్మం జిల్లాలో అధికంగా 1,09,971 ఫామ్? 18లు అందాయి. ప్రస్తుతం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మందకొడిగా సాగుతోంది.

నామినేషన్ల ఆఖరి గడువుదాకా దరఖాస్తు చేసుకోవచ్చు

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1,15,350 దరఖాస్తులే ఆమోదం పొందగా వరంగల్-ఖమ్మం-నల్గొండలో 2,33,861 ఓట్లు ఓకే అయ్యాయి. ఈనెల 25న గ్రాడ్యుయేట్ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించి, అదే రోజు నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తారు. ఈ సమయంలోనూ ఓటు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు. డిసెంబరు 30న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారు. అయితే తుది జాబితా ప్రకటించిన తర్వాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రాడ్యుయేట్ ఎన్నికల నామినేషన్ల గడువు చివరి రోజు వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని సీఈవో వెల్లడించారు.

ఉమ్మడి వరంగల్‌లోనూ స్పర్శ్ అక్రమాల కలకలం

■ పాఠశాల నిధుల వినియోగంలో భారీ అవకతవకల ఆరోపణలు.. రూ.5 కోట్ల కుంభకోణంపై చర్చ

■ రూ.25 కోట్ల లావాదేవీలు.. 10 శాతం కమీషన్ల దందా?

■ వస్తువులు కొనకుండానే నిధుల వినియోగం పూర్తయినట్లు రికార్డులు

(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ స్పర్శ్ విధానంలో అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. పాఠశాలలకు అవసరమైన వస్తువులను ఒకేసారి కొనుగోలు చేయాలనే నిబంధనను ఆసరాగా చేసుకుని కొందరు మధ్యవర్తులు, సంబంధిత వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లో వెలుగుచూసిన వ్యవహారం తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ చర్చనీయాంశంగా మారింది.కొన్ని ప్రాంతాల్లో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల పేర్లతో కొనుగోళ్ల వ్యవహారాలు సాగుతుండగా, వరంగల్‌లో విద్యా శాఖకు చెందిన కొందరు వ్యక్తులు తమ ఇళ్లలోనే కాగితపు దుకాణాలు ఏర్పాటు చేసి రసీదులు జారీ చేసినట్లు ఆరోపణలు వినిఎ స్తున్నాయి. వాస్తవంగా వస్తువులు కొనుగోలు చేయకుండానే రసీదులు పొందుతూ, కొందరు ఉపాధ్యాయులు పది శాతం వరకు కమీషన్ ఇచ్చి నిధుల వినియోగాన్ని పూర్తిచేసుకుం టున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యమైన పారదర్శక కొనుగోళ్లుపక్కదారి పడుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

రూ.25 కోట్ల లావాదేవీలు.. రూ.5 కోట్ల అక్రమాల ఆరోపణలు!

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటికే సుమారు రూ.25 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు ఉపాధ్యాయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇందులో పది శాతం చొప్పున కమీషన్లు చేతులు మారితే రూ.2.5 కోట్ల వరకు మధ్యవర్తులకు చేరే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు రూ.5 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహా రంపై సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అరకొర నిధులతో పాఠశాలలను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఈ పరిణామాలు మరింత భారంగా మారుతున్నాయి.

ప్రాథమిక ఉపాధ్యాయుల్లో అసంతృప్తి

స్పర్శ్ విధానంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిధుల వినియోగంపై స్వతంత్ర అధికారం లేకుండా, కాంప్లెక్స్ పరిధిలోకి తీసుకురావడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఉన్నత పాఠశాలల నిధుల వినియోగ బాధ్యతలు సంబంధిత ప్రధానోపాధ్యాయులకే అప్పగించి, ప్రాథమిక పాఠశాలల విషయంలో మాత్రం ఆ బాధ్యతలను ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించడం వివక్షకు తావిస్తోందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల పాఠశాలల అవసరాలకు అనుగుణంగా నిధులు వినియోగించుకునే అవకాశం తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



స్పర్శ్ విధానాన్ని రద్దు చేయాలి

స్పర్శ్ విధానంలో చోటుచేసుకుంటున్నట్లు ఆరోపణలు ఎదురవుతున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఉపాధ్యాయ సంఘాలు, పాఠశాలల ఉపాధ్యాయులు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానమంటూ బాధ్యత నుంచి తప్పుకోకుండా, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి విధానాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే స్పర్శ్ విధానాన్ని రద్దు చేసి పాఠశాలలకు నేరుగా నిధులు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

2లో

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

దీపావళి పండగ



దీపాల వరుసలతో
ఇల్లంతా ఆహ్లాదం,
వాకిళ్ళు ముగ్గులతో
పువ్వులతో తోరణం,
జిగేలులైట్లఅలంకరణం,
ఇల్లంతావెలుగులమయం,
పండగ హరతులతో
కల్గిననూతనఉత్తేజం,
పేనీలుపాయసాలతో
ఉదయాన్నేఅల్పాహారం,
పలురకాలపిండివంటలతో
మధ్యాహ్నభోజనం,
సాయంత్రాన దీపప్రమిదలతో
ఇల్లంతావెలుగులమయం,
ధనలక్ష్మిదేవిపూజ
వ్రతం,భక్తిగా చేయు..
కేదారేశ్వరుడి నోములవ్రతం,
ఆహ్లాదఆర్భాటఆనందంతో
బాణాసంచాతో సంబరం,
మతాబుల వెలుగులతో
దీపావళిపండగప్రశస్తం!
ఈదీపావళిపండగఈయేట
ప్రతిఒక్కరిజీవితాల్లో
వెలుగులుతేవాలని
ఆకాంక్షిద్దాం!!

ఎన్.రాజేష్-కవి,జర్నలిస్ట్,
హైదరాబాద్-9849335757.

డ్రగ్స్ భూతంపై విద్యార్థుల సమరశంఖం!

- 600 మంది విద్యార్థులతో కదం తొక్కిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్
- మాదక ద్రవ్యాల మహమ్మారికి చరమగీతం పాడాలని ర్యాలీ.. యువత భవిష్యత్తుపై ఏసీపీ మడత రమేష్ ఆందోళన



రామగిరి జోర్దార్ ప్రతినిధి:మాదక ద్రవ్యాల మత్తులో యువత భవిష్యత్తు కొట్టుకుపోకుండా ఇప్పటి నుంచే అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, క్రీడలు, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసుల బాధ్యతే కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే సందేశంతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు భారీ చైతన్య ర్యాలీ నిర్వహించారు.

రోడ్లపైకి 600 మంది విద్యార్థులు.. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు

స్థానిక కల్వచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ మార్కెట్ రోడ్డు నుంచి పాఠశాల వరకు సుమారు 600 మంది విద్యార్థినీ విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. విద్యార్థుల క్రమబద్ధమైన ర్యాలీ, నినాదాలు స్థానికులను ఆలోచింపజేశాయి.

మత్తు మత్తులో భవిష్యత్తును చిదిమేసుకోవద్దు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు అలవాటుపడుతున్న యువత తమ విలువైన జీవితాలను, ఉజ్వల భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వేసుకునే కీలక సమయమని, ఈ దశలో చెడు అలవాట్లకు ఆకర్షితులైతే జీవిత లక్ష్యాలు దూరమవుతాయని హెచ్చరించారు.

మొబైల్ మోజు వీడి.. మైదానాల బాట పట్టాలి

మాదక ద్రవ్యాలే కాకుండా నేటి విద్యార్థులను మొబైల్ ఫోన్ల అధిక వినియోగం కూడా చదువుకు, ఆరోగ్యానికి దూరం చేస్తోందని ఏసీపీ పేర్కొన్నారు. గంటల తరబడి ఫోన్లలో గడపకుండా ఆట స్థలాల్లో క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యలో రాణించి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు హితబోధ చేశారు.

నాటికలతో డ్రగ్స్ భూతం అసలు రూపం ఆవిష్కరణ

ర్యాలీతో పాటు పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను కళ్లకు కట్టినట్లు చూపించాయి. ముఖ్యంగా డ్రగ్స్ భూతం రూపంలో విద్యార్థి చేసిన వేషధారణ, ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. వినోదం ద్వారా సామాజిక సందేశాన్ని అందించిన విద్యార్థుల ప్రతిభను పలువురు అభినందించారు.

విద్యతో పాటు సామాజిక బాధ్యతలోనూ ముందుగు

విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించేలా ఇంతటి భారీ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఏసీపీ పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.మత్తుకు దూరం.. లక్ష్యానికి చేరువ.. అనే సందేశంతో సాగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను చాటిచెప్పింది.

టెక్నీషియన్ల ముసుగులో
రిమ్స్‌లో వెంటిలేటర్ల చోరీ



- 32 లక్షల విలువైన వైద్య పరికరాలు స్వాధీనం
- కేసును ఛేదించిన పోలీసులు

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో జరిగిన వెంటిలేటర్ల చోరీ కేసును పోలీసులు నాలుగు రోజుల్లోనే ఛేదించారు. టెక్నీషియన్లుగా పరిచయం చేసుకుని ఆస్పత్రిలోకి ప్రవేశించిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా నుంచి సుమారు రూ.32 లక్షల విలువైన నాలుగు వెంటిలేటర్లు, ఇతర వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.గత నెల 30న మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు చెందిన సజ్జన్ బాసన్ మోతే, అభిజిత్ అనే ఇద్దరు వ్యక్తులు సూటు, బూటు ధరించి టెక్నీషియన్ల ముసుగులో రిమ్స్ ఆస్పత్రిలోకి ప్రవేశించారు. అనంతరం ఆర్ఐసీయూ విభాగంలో చికిత్సకు వినియోగిస్తున్న మైండ్‌రే కంపెనీకి చెందిన నాలుగు వెంటిలేటర్లతో పాటు ఇతర పరికరాలను అపహరించారు.చోరీ చేసిన వెంటిలేటర్లను హైదరాబాద్‌కు చెందిన మెడికల్ పరికరాల వ్యాపారి కొండారెడ్డికి ఒక్కొక్కటి రూ.5 లక్షల చొప్పున విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అనంతరం కారులో పరికరాలను తరలిస్తుండగా ఆదిలాబాద్ ఆర్టీఏ కార్యాలయం సమీపంలో పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు.ఈ కేసులో మహారాష్ట్రలోని చంద్రపూర్‌తో పాటు నిజామాబాద్‌లో జరిగిన చోరీలతోనూ ముఠాకు సంబంధాలున్నట్లు గుర్తించారు. అభిజిత్ పరారీలో ఉండగా, అతడి కోసం గాలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. సమావేశంలో డీఏస్పీ జీవన్‌రెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

యూపీహెచ్‌సీని ఆకస్మికంగా
తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ



- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ లక్ష్యాలను పూర్తి చేయాలి
- వైద్య సిబ్బందికి ఆదేశాలు
- డాక్టర్ అప్పయ్య

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య పెద్దమ్మగడ్డ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ స్టోర్‌లో మందుల నిల్వలు, పంపిణీ వివరాలు, వివిధ రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.
జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అవుట్‌రీచ్ ఇమ్యునైజేషన్ కార్యక్రమం, ఎన్‌సీడీ రికార్డులను పరిశీలించి రక్తపోటు, మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధులను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించాలన్నారు.
జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, పొగాకు, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

అక్రమ బాణాసంచా నిల్వలు
విక్రయాలపై కఠిన చర్యలు

- అనుమతులు,లైసెన్సులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం,జోర్దార్ ప్రతినిధి:దీపావళి పండుగను ప్రజలందరూ సురక్షితంగా జరుపుకోవాలని దమ్మపేట మండల అధికారులు సూచించారు. మండలంలోని బాణాసంచా వ్యాపారులు సంబంధిత అధికారుల అనుమతులు, చెల్లుబాటు అయ్యే లైసెన్సులు లేకుండా బాణాసంచా నిల్వ చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.ఇళ్లలో అక్రమంగా మందుగుండు సామగ్రి నిల్వ చేసినా, అనుమతులు లేకుండా విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ బాణాసంచా నిల్వలు, విక్రయాలు గుర్తిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దీపావళి కానుకగా
ఆదిలాబాద్‌కు ఐటీ టవర్

- 54 కోట్లతో నిర్మాణం పూర్తి
- 2 వేల మందికి ఉద్యోగ అవకాశాలు

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని బట్టి సవర్గం గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కన నిర్మించిన ఐటీ టవర్ ఈనెల 9న ప్రారంభం కానుంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. రూ.54 కోట్ల వ్యయంతో మూడెకరాల విస్తీర్ణంలో జీ ప్లస్ నాలుగు అంతస్తుల్లో 65 వేల చదరపు అడుగుల వైశాల్యంతో ఈ టవర్‌ను నిర్మించారు. ఆధునిక సాంకేతిక సదుపాయాలు, సెంట్రలైజ్డ్ ఏసీ, హైస్పీడ్ ఇంటర్నెట్, కాన్ఫరెన్స్ హాళ్లు, పార్కింగ్ తదితర వసతులు కల్పించారు. మూడు షిఫ్టుల్లో సుమారు 2 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే సామర్థ్యం ఉంది.



ఇప్పటికే పలు ఐటీ సంస్థలతో ఒప్పందాలు కుదిరాయి. మరిన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఆదిలాబాద్‌కు వచ్చే అవకాశం ఉండటంతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.
రాష్ట్రంలో ఎనిమిదో ఐటీ కేంద్రంగా ఆదిలాబాద్ సేవలు అందించనుంది.

చలివాగులో అక్రమ
ఇసుక రవాణాను అరికట్టాలి



- ఎమ్మార్పీఎస్

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని చలివాగు పరివాహక ప్రాంతాల నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచందర్ మాదిగ, మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించడం వల్ల సహజ వనరులు, పర్యావరణానికి నష్టం వాటిల్లడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ అక్రమ ఇసుక రవాణా కొనసాగుతోందని విమర్శించారు. రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణలు మానుకొని అక్రమ రవాణాను అరికట్టడంపై దృష్టి సారించాలని సూచించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మాడుగుల వీరయ్య మాదిగ, గౌరవ అధ్యక్షుడు అంబాల సారయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి ఇల్లందుల శంకర్ మాదిగ, కోశాధికారి మచ్చ పైడి మాదిగ, ఎంఎస్పీ మండల కార్యదర్శి మచ్చ రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను
సకాలంలో పూర్తి చేయాలి



- రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:హనుమకొండ జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై ఆయన ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. మాతా శిశు ఆరోగ్య సేవల్లో భాగంగా గర్భిణీల ముందస్తు నమోదు, హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, సురక్షిత ప్రసవాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చిన్నారుల టీకాల వివరాలను యూ-విన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.అలాగే అసంక్రమణ వ్యాధులు, క్షయ,హెచ్ఐవీ,దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వ్యాధులను ముందస్తుగా గుర్తించి బాధితులకు నిరంతర చికిత్స అందించాలని తెలిపారు.రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్,డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి,ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రజిత,డాక్టర్ కృష్ణారావు,డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ మురళి, అడ్మిన్‌స్ట్రేటివ్ ఆఫీసర్ కోలా రాజేష్ కుమార్, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తాం



- ఫౌండర్ కెప్టెన్ లక్ష్మీకాంతరావును కలిసి ఆశీర్వాదం తీసుకున్న ప్రభాకర్ రావు టీమ్

హుజూరాబాద్, జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ క్లబ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 13 మంది అభ్యర్థులు తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతూ క్లబ్ ఫౌండర్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావును హనుమకొండలోని హంటర్ రోడ్డులో ఆయన నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యదర్శి అభ్యర్థి కట్కూరి మల్లారెడ్డి, వైస్ చైర్మన్ అభ్యర్థి పుల్లూరి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో కెప్టెన్ ఆశీర్వాదం తీసుకున్నారు.
ఈ సందర్భంగా నాగార్జున డైరీ చైర్మన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. క్లబ్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు సమాజ సేవా కార్యక్రమాలను విస్తరించి, హుజురాబాద్ క్లబ్‌కు మంచి పేరు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అభ్యర్థి మంద రమేష్ ఆర్కే, కోశాధికారి అభ్యర్థి తాడికల్ సీను, కార్యవర్గ సభ్యుల అభ్యర్థులు కేసిరెడ్డి నర్సింహారెడ్డి, గడ్డం ధర్మారెడ్డి, మాగంటి శ్రీధర్, విష్ణుదాసు గోపాల్‌రావు, మేకల రాజిరెడ్డి, బత్తుల సమ్మయ్య, జున్నోజు రాజేందర్, పొనుగంటి శ్రవణ్ కుమార్, ఆకినపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రభాకర్ రావు బృందానికి మద్దతుగా ఎర్రం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

ఆదివారం,
నవంబర్ 08 2026

పెండల్వాడలో అక్రమ మద్యం పట్టివేత



- మహారాష్ట్ర నుంచి దేశీదారు తరలింపు
- అధికారులను చూసి పరారైన నిందితులు

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం పెండల్వాడ గ్రామంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. మహారాష్ట్ర నుంచి పెండల్వాడకు అక్రమంగా దేశీదారు తరలిస్తున్న శ్రీనివాస్, మారుతి, సునీల్, రాజు, సుభాష్ అనే వ్యక్తులు అధికారులను గమనించి మద్యం పెట్టెలను వదిలి పరారయ్యారు. నిందితులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

గండ్ర వెంకటరమణారెడ్డిపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యక్తిగత విమర్శలను మానుకోవాలని టేకుమట్ల మండల బీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మానేరు, చలివాగుల నుంచి జరుగుతున్న ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతులు, కేటాయింపులు, తరలింపు వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కోటంచ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పేరు మీద ఇసుక తరలింపుపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పష్టత ఇవ్వాలని కోరారు. దేవస్థాన నిర్మాణం ప్రభుత్వ నిధులతో జరుగుతోందా? వ్యక్తిగత నిధులతో చేపడుతున్నారా? నిర్మాణానికి



ఇసుక కేటాయింపులు ఎలా జరిగాయో వెల్లడించాలని ప్రశ్నించారు. గండ్ర వెంకటరమణారెడ్డి రెండుసార్లు ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా గెలిచిన నాయకుడని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. వ్యక్తిగత విమర్శలు పక్కన పెట్టి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఇసుక రవాణా వ్యవహారంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు రేపు టేకుమట్లకు వచ్చి చర్చలో పాల్గొనాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, బండెల నరేష్, పోతనవేణి ఐలయ్య, నేరెళ్ల శ్రీనివాస్, మారం లింగారెడ్డి, పొన్నం చంద్రయ్య,

గజ్జి రమేష్, నల్లబెల్లి రవీందర్, కొండ్ర ఓదెలు, దొడ్ల కోటేశ్వర్, సర్పంచులు మాట్ల శ్రీనివాస్, పిట్టల వీరాస్వామి, మేకల రాజు, టౌన్ అధ్యక్షుడు నిమ్మల స్వామి, వేమ సారయ్య, బోండ్ల మహేష్, మారపెల్లి కొమురయ్య, చెలకాని రాకేష్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత ప్రజాసేవలో భాగస్వాములు కావాలి



- యువ నాయకత్వానికి బీజేపీలో ప్రాధాన్యత
- గంట సంపత్ పిలుపు

హుజూరాబాద్,జోర్దార్ప్రతినిధి:యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని ప్రజాసేవలో భాగస్వాములు కావాలని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంట సంపత్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ యువతకు ప్రాధాన్యత నిస్తూ, వారి నాయకత్వ లక్షణాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు.దేశ అభివృద్ధి, ప్రజాసేవ, జాతీయ సమైక్యత, సుపరిపాలనలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను తెలుసుకొని, సంస్థాగత బలోపేతంతో పాటు బూత్ స్థాయి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. హుజూరాబాద్ పట్టణంలోని యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంట సంపత్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి యాంసాని శశిధర్, బూత్ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి ఆత్మగౌరవ భవనానికి 5 కోట్లు మంజూరు



- సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పాలాభిషేకం

కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి: హైదరాబాద్‌లో పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం రూ. 5 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో పద్మశాలి యువజన కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం రూన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ.. పద్మశాలి సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నవంబర్ 29న హనుమకొండ ఎర్రగట్టు గుట్ట వద్ద నిర్వహించనున్న కార్తీక మాస వనభోజనాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యం రాజగోపాల్, మండల అధ్యక్షుడు బొప్ప శివశంకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు, పద్మశాలి యువజన కమిటీ సభ్యులు,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం తండ్రి దాసరపు లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిషన్ చైర్మన్, దళితరత్న దబ్బేట రమేష్, టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి పుల్యాల గాంధీ, మొగుళ్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంద సాంబయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి శాస్త్రుల కిరణ్, రేణుకుంట్ల శంకర్, పార్నంది రాములు, మధునయ్య, దాసరపు సదానందం తదితరులు పాల్గొన్నారు.

స్కాట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం



- జెండా ఆవిష్కరించి బేడెన్ పావెల్ చిత్రపటానికి నివాళులర్పించిన వేణుగోపాల్ గౌడ్

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్‌లోని ఓ పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ గౌడ్ జెండా ఆవిష్కరించి, సంస్థ వ్యవస్థాపకుడు బేడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.

పరిశుభ్రత లేని పల్లె ధవాఖానా



జోర్దార్ ముత్తారం ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గల పల్లె ధవాఖానా లో డాక్టర్ అందుబాటులో లేదు అంతే కాకుండా వైద్యశాల చుట్టూ పక్కల మొత్తం చెత్తతో నిండి వున్నది. గ్రామ పంచాయతీకి సంభందించిన మరుగుదొడ్లు, మూత్రశాలలు పూర్తిగా చెత్తతో నిండి దుర్వసన వస్తుంది. ప్రక్కన ఉన్న పిల్లల ఆటస్థలం ఉన్న అక్కడికి వచ్చే పిల్లలకు అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉన్న గ్రామ పంచాయతీకి సంబందించిన అధికారులు నాయకులు స్పందిచడం లేదు. పారిశుద్ద కార్మికులకు మార్చి నెల జీతం ఇప్పటికి ఇవ్వలేదని, మాకు దానిని శుభ్రం చేయమని అధికారి కాని సర్పంచ్ మాకు చెప్పలేదని వారు తెలిపారు. కొన్ని నెలల క్రింద మరుగుదొడ్లు పైన పెట్టిన వాటర్ ట్యాంక్ చెడిపోయిన నెలలు గడిచిన దానిని ఇప్పటి వరకు పట్టించుకోలేదు. గ్రామ పంచాయతీ వద్దకు వచ్చే ప్రజలకు, ముఖ్యంగా మహిళలు మూత్రశాలలు పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పిల్లల ఆరోగ్యం, గ్రామ పంచాయతీకి వచ్చే ప్రజల ఆరోగ్యం మీద దృష్టిలో పెట్టుకొని అధికారులు గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యులు పల్లె దావఖానా, మరుగుదొడ్లు శుభ్రం చేయాలని గ్రామ ప్రజలు యువత కోరుతున్నారు.

చీకటిని పారదోలి వెలుగును ఇచ్చేదే "దీపావళి "



దీపావళి దీపావళి అంటే 'దీపాల వరుస' అని అర్థం. చీకటిని పారదోలే ఈ పండుగ, కష్టాల్లోనూ సుఖం కలగాలనే సందేశాన్ని మానవాళికి అందిస్తున్నది. చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ ఈ పండుగను జరుపుకోవడం కనిపిస్తుంది.ఈ నెల ఆదివారం 8 వ తేదీన దేశ వ్యాప్తముగ ఈ పండగను అంగరంగ వైభవంగా జరుపుకోనున్నాము

దీపావళి నరకాసురుడి సంహారాన్ని పురస్కరించుకుని ఈ పండుగ చేసుకుంటారు. భూదేవి, వరాహమూర్తి దంపతుల కుమారుడైన నరకాసురుడు అత్యంత శక్తిశాలి. ప్రాగ్‌జ్యోతిషపురం రాజధానిగా చేసుకొని రాజ్యపాలన చేసేవాడు. తపోశక్తితో దేవతలను హింసించాడు. ఇంద్రుడి సింహాసనాన్ని ఆక్రమించాడు.

అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా చేసుకునే పండుగ దీపావళి. విజయోత్సవాన్ని దీప మాలికల ద్వారా వ్యక్తం చేయడం ఈ పండుగ ప్రత్యేకత. బలి చక్రవర్తిని శ్రీమహావిష్ణువు వామనుడై పాతాళానికి అణచివేసిన రోజు ఇదే. విక్రమార్క చక్రవర్తి పట్టాభిషిక్తుడు అయ్యింది కూడా ఈ పర్వదినం నాడే!

నరకాసురుడి సంహారాన్ని పురస్కరించుకుని ఈ పండుగ చేసుకుంటారు. భూదేవి, వరాహమూర్తి దంపతుల కుమారుడైన నరకాసురుడు అత్యంత శక్తిశాలి. ప్రాగ్‌జ్యోతిషపురం రాజధానిగా చేసుకొని రాజ్యపాలన చేసేవాడు. తపోశక్తితో దేవతలను హింసించాడు. ఇంద్రుడి సింహాసనాన్ని ఆక్రమించాడు. దేవమాత అయిన అదితి కర్ణ కుండలాలను లాక్కున్నాడు. వేలాది మంది స్త్రీలను చెరబట్టాడు. నరకుడి దురాగతాల గురించి ఇంద్రాది దేవతలు కృష్ణుడికి చెప్పి మొరపెట్టుకున్నారు. గోపాలుడు సత్యభామా సమేతుడై నరకాసురుణ్ని సంహరించాడు. నరకుడి పీడ వదిలినందుకు దేవతలు, మానవులు సంతోషించి దీప మాలికలు వెలిగించారు. అప్పటినుంచి దీపావళి పండుగ సంప్రదాయంగా వస్తున్నది. ఈ పండుగ సందర్భంలో కాల్చే పటాకులు నరకుడి మీద ప్రయోగించిన మారణాయుధాలకు చిహ్నాలుగా భావిస్తారు.

అయితే, మనలోని అజ్ఞానాన్ని పారదోలి, జ్ఞాన సంపదను వృద్ధి చేసుకోవాలని దీపావళి సందేశమిస్తుంది. హృదయం అనే ప్రమిదలో విజ్ఞాన జ్యోతిని వెలిగించడమే దీపావళి అంతరార్థం. దీపావళి కొన్ని ప్రాంతాల్లో మూడు రోజుల పండుగ. మరికొన్ని చోట్ల ఐదు రోజుల పండుగగా చేసుకుంటారు. ఆశ్వయుజ బహుళ త్రయోదశి (ధన త్రయోదశి) మొదలు కార్తిక శుద్ధ విదియ (భ్రాతృ విదియ) వరకు ఐదు రోజులు కొనసాగుతుంది.

నరక చతుర్దశి నాడు ఆడపిల్లలు ఇంట్లో వారికి హారతులు ఇవ్వడం సంప్రదాయం. దీనివల్ల నరక బాధలు తప్పుతాయని విశ్వాసం. అమావాస్య నాడు లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. సాగర మథనంలో లక్ష్మీదేవి ఇదే రోజు ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లక్ష్మీపూజ చేస్తారు. అమావాస్య మర్నాడు కొన్ని ప్రాంతాల్లో బలి పాడ్యమిగా చేసుకుంటారు. విదియ నాడు యమ ద్వితీయగా జరుపుకొంటాం. ఆనాడు అన్నదమ్ములు తమ అక్కాచెల్లెళ్ల చేతి వంట తినాలనే నియమం ఉంది.

ఏడాదికి ఒకసారైనా సోదరి ఇంటికి వెళ్లి ఆమె యోగక్షేమాలు విచారించాలని ఈ పండుగ తెలియజేస్తుంది.

దేశ వ్యాప్తంగా కోట్లాది రూపాయల టపాసులు కాలుస్తుంటారు.వాని వల్ల కూడా పర్యావరణ కాలుష్యం అధికం అవుతూ ఉంది తక్కువ పొగ వెదచల్లే టపాసులు కాల్చాలి అధిక శబ్దాలు గల బాంబులు,టపాసులు కాల్చవద్దు ధ్వని కాలుష్యాన్ని అరికడదాం కుటుంబ సమేతంగా పండగను జరుపుకుందాం

నవంబర్ 8 న దీపావళి పండగ సందర్భముగ

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా
9848445134

ఐడియల్ పాఠశాలలో ప్రేరణాత్మక కార్యక్రమం



హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:హనుమకొండ పట్టణంలోని ఐడియల్ పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులతో స్ఫూర్తిదాయక సందేశం అందజేసి ఉత్తేజపరిచారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణతో పాటు ఉన్నత లక్ష్యాలను సాధించాలనే తపనను పెంపొందించడమే లక్ష్యంగా ఐడియల్ స్కూల్ ,ప్రకాష్ రెడ్డి పేట పాఠశాల లో ప్రేరణాత్మక కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సర్ఫరాజ్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నిట్ కాలేజ్ సీనియర్ ప్రొఫెసర్ కోల ఆనంద్ కిషోర్ మరియు ఉపాధ్యాయులు ఎం రాజ్‌కుమార్ విద్యార్థులను ఉద్దేశించి విలువైన సందేశాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ జీవితానికి పునాది వంటిదని, ఈ దశలోనే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, జ్ఞానం, నైపుణ్యాలు, నైతిక విలువలు, సమయ పాలన, క్రమశిక్షణ మరియు సామాజిక బాధ్యత లను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు విలువైన సమయాన్ని జ్ఞాన సముపార్జన కొరకు వెచ్చిస్తే మంచి ఫలితాలు పొందుతారని సూచించారు.

ఉచిత న్యాయ సహాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



- లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం
- టోల్‌ఫ్రీ నంబర్ 15100కు సంప్రదించండి

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని మొగుళ్లపల్లి మండల పారా లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు. నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని మొగుళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.నిరుపేదలు, అణగారిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు రూ.3 లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం సంస్థ ప్రధాన ఉద్దేశమని వివరించారు. వివిధ కేసుల్లో ఉన్నవారు లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుని విలువైన సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకోవచ్చన్నారు.ఉచిత న్యాయ సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 15100ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అజ్ఞానం పోయి జ్ఞానం వెలిగే పర్వదినం - దీపావళి

- దీపంతో మొదలై దీవెనతో ముగిసే ఐదు రోజుల పండుగ
- వెలుగుతో పాటు బాధ్యతను పంచే పండుగ - దీపావళి



పండుగ ప్రత్యేకం ! వెలుగుల కథనం

1. దీపాల వరుస అంటేనే దీపావళి

దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. చీకటిని పారదోలే ఈ పండుగ, కష్టాల్లోనూ సుఖం కలగాలనే సందేశాన్ని మానవాళికి అందిస్తుంది. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ ఈ పండుగను జరుపుకుంటారు. ఈ నెల 8వ తేదీ ఆదివారం రోజున దేశ మంతటా ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోనున్నాము.

2. నరకాసురుడి సంహారంతో మొదలైన వెలుగు

భూదేవి, వరాహమూర్తి దంపతుల కుమారుడైన నరకాసురుడు అత్యంత శక్తిశాలి. ప్రాగ్‌జ్యోతిష పురం రాజధానిగా చేసుకొని రాజ్యపాలన చేసేవాడు. తపోశక్తితో దేవతలను హింసించాడు. ఇంద్రుడి సింహాసనాన్ని ఆక్రమించాడు. దేవమాత అయిన అదితి కర్ణ కుండలాలను లాక్కున్నాడు. వేలాది మంది స్త్రీలను చెరబట్టాడు.

3. దేవతల మొర - కృష్ణుడి విజయం

నరకుడి దురాగతాల గురించి ఇంద్రాది దేవతలు కృష్ణుడికి చెప్పి మొరపెట్టుకున్నారు. గోపాలుడు సత్యభామ సమేతుడై నరకాసురుడిని సంహరించాడు. నరకుడి పీడ వదిలినందుకు దేవతలు, మానవులు సంతోషించి దీప మాలికలు వెలిగించారు. అప్పటినుంచి దీపావళి పండుగ సంప్రదాయంగా వస్తున్నది.

4. అధర్మంపై ధర్మం గెలిచిన గుర్తు

అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా చేసుకునే పండుగ దీపావళి. విజయోత్సవాన్ని దీప మాలికల ద్వారా వ్యక్తం చేయడం ఈ పండుగ ప్రత్యేకత. బలి చక్రవర్తిని శ్రీమహావిష్ణువు వామనుడై పాతాళానికి అణచివేసిన రోజు ఇదే. విక్రమార్క చక్రవర్తి పట్టాభిషిక్తుడు అయ్యింది కూడా ఈ పర్వదినం నాడే!

5. టపాసులు - మారణాయుధాలకు చిహ్నం

ఈ పండుగ సందర్భంలో కాల్చే టపాసులు నరకుడి మీద ప్రయోగించిన మారణాయుధాలకు చిహ్నాలుగా భావిస్తారు. అయితే, మనలోని అజ్ఞానాన్ని పారదోలి, జ్ఞాన సంపదను వృద్ధి చేసుకోవాలని దీపావళి సందేశమిస్తుంది. హృదయం అనే ప్రమిదలో విజ్ఞాన జ్యోతిని వెలిగించడమే దీపావళి అంతరార్థం.

6. దీపంతో మొదలై దీవెనతో ముగిసే ఐదు రోజులు

దీపావళి కొన్ని ప్రాంతాల్లో మూడు రోజుల పండుగ. మరికొన్ని చోట్ల ఐదు రోజుల పండుగగా చేసుకుంటారు. ఆశ్వయుజ బహుళ త్రయోదశి (ధన త్రయోదశి) మొదలు కార్తిక శుద్ధ విదియ (భ్రాతృ విదియ) వరకు ఐదు రోజులు కొనసాగుతుంది.

7. నరక చతుర్దశి - ఆడపిల్లల హారతి

నరక చతుర్దశి నాడు ఆడపిల్లలు ఇంట్లో వారికి హారతులు ఇవ్వడం సంప్రదాయం. దీనివల్ల నరక బాధలు తప్పుతాయని విశ్వాసం.

8. అమావాస్య నాడు లక్ష్మీ పూజ

అమావాస్య నాడు లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. సాగర మథనంలో లక్ష్మీదేవి ఇదే రోజు ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లక్ష్మీపూజ చేస్తారు.

9. బలి పాడ్యమి - భ్రాతృ విదియ

అమావాస్య మర్నాడు కొన్ని ప్రాంతాల్లో బలి పాడ్యమిగా చేసుకుంటారు. విదియ నాడు యమద్వితీయగా జరుపుకుంటాం. ఆనాడు అన్నదమ్ములు తమ అక్కాచెల్లెళ్ల చేతి వంట తినాలనే నియమం ఉంది. ఏడాదికి ఒకసారైనా సోదరి ఇంటికి వెళ్లి ఆమె యోగక్షేమాలు విచారించాలని ఈ పండుగ తెలియజేస్తుంది.

10. వెలుగుతో పాటు బాధ్యత కూడా

దేశ వ్యాప్తంగా కోట్లాది రూపాయల టపాసులు కాలుస్తుంటారు. వాని వల్ల గాలి కాలుష్యం అధికం అవుతుంది. కాబట్టి ఈసారి దీపాలతో ఎక్కువ వెలుగు, టపాసులతో తక్కువ పొగ అనే నినాదంతో పండుగను జరుపుకుందాం. ఇంటిని, మనసును, సమాజాన్ని వెలుగుతో నింపడమే నిజమైన దీపావళి.

అందరికీ వెలుగుల పండుగ శుభాకాంక్షలు!.

రావుల రాజేశం కవి రచయిత
వ్యాసకర్త సామాజికవేత్త జర్నలిస్టు

ఆర్టీఐ రక్షక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా
అట్ల శ్రీనివాస్ రెడ్డి నియామకం

- అవినీతి నిర్మూలనే లక్ష్యం.. ప్రజా హక్కుల పరిరక్షణకు కృషి



(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అవినీతి నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్న ఆర్టీఐ రక్షక్ సంస్థ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అట్ల శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఆర్టీఐ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు చెన్నూరి ప్రవీణ్ మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి సేవలు, అనుభవం సంస్థ బలోపేతానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

నూతనంగా నియమితులైన అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్, జిల్లా అధ్యక్షుడు చెన్నూరి ప్రవీణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో యువతకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగంపై ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. అవినీతి, అక్రమాలపై చట్టబద్ధంగా పోరాడుతూ ప్రజల భాగస్వామ్యంతో అవినీతి నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

పత్తి కొనుగోళ్లలో రైతులకు
ఇబ్బందులు కలగకుండా చర్యలు




ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్‌లోని జైగురు జిన్నింగ్ మిల్, రజిత జిన్నింగ్ మిల్లులను శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పత్తిలో తేమ శాతాన్ని పరిశీలించి, కొనుగోళ్ల తీరును సమీక్షించారు. డీఎంవో గజానంద్, మార్కెటింగ్ ఏడీ విట్టల్, ఏకేపీ సిబ్బందితో కలిసి మిల్లులను సందర్శించి పత్తి కొనుగోళ్లకు సంబంధించి పలు సూచనలు చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రశాంత వాతావరణంలో పత్తి కొనుగోళ్లు నిర్వహిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి

జోర్దార్ ముత్తారం ప్రతినిధి:మంథని నియోజకవర్గంలో ప్రజలను ప్రజల రూపకంగా ప్రభుత్వాలు చూడాలని అదే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వములో చేపట్టిన సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు వచ్చాయని ఉదాహరణకు కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా,ఆసరా పెన్షన్లు,యాదవ సోదరులకు గొర్లు, సీఎం రిలీఫ్ ఫండ్, ఇలా చూసుకుంటా పోతే ఎన్నో సంక్షేమ ఫలాలు పార్టీ భేదాలు చూడకుండా గత ప్రభుత్వంలో వచ్చాయి మరి ఈ ప్రభుత్వంలో మొదట విడతగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎన్నో అవకతవకలు జరిగాయి, ఇప్పుడు అలాంటి అవకతవకలు జరగకుండా చూసుకొని నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయాలని కోరుతున్నాము ఈ సమావేశంలో రాష్ట్ర దళిత సేన క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గద్దల శంకర్,
మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను వివరించారు

నకిలీ వైద్యులపై మెడికల్ కౌన్సిల్ కొరడా!



- వరంగల్‌లో నాలుగు అక్రమ వైద్య కేంద్రాల గుర్తింపు.. నిర్వాహకులపై పోలీసు కేసులు
- అర్హతలు లేకుండానే అల్లోపతి వైద్యం.. ప్రజారోగ్యంతో చెలగాటమాడితే చర్యలు తప్పవని హెచ్చరిక



వరంగల్ జోర్దార్ ప్రతినిధి:సరైన వైద్య అర్హతలు, చట్ట బద్ధమైన నమోదు లేకుండానే అల్లోపతి వైద్యం నిర్వహిస్తున్న వారిపై తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) కొరడా ఝుళిపించింది. వరంగల్ నగరంలోని ఉర్సు ప్రాంతంలో నాలుగు అక్రమ వైద్య కేంద్రాలను గుర్తించి, వాటి నిర్వాహకులపై పోలీసు కేసులు నమోదు చేయించింది. తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌కు చెందిన డాక్టర్ కె.యు.ఎన్. విష్ణు, డాక్టర్ అన్వర్ మియాలతో కూడిన తనిఖీ బృందం గత ఆగస్టు 5న ఉర్సు ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో సరైన వైద్య అర్హతలు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించిన నాలుగు కేంద్రాలపై కౌన్సిల్ ఫిర్యాదు చేసింది. ఉర్సు జగీర్‌లోని ఎస్. జయలక్ష్మి క్లినిక్ నిర్వాహకుడు చిట్యాల సిద్ధేశ్వర్, మెయిన్ రోడ్డులోని అన్నిక్ష ఫార్మసీ నిర్వాహకుడు గాడె శివశంకర్ (బి.ఫార్మసీ), కరీమాబాద్ రోడ్డులోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు గడ్డం హరీష్ (ఇంటర్మీడియట్), ఉర్సు బోర్డాయిలోని మరో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు గడ్డం శ్రీనివాస్‌పై చర్యలకు ఫిర్యాదు చేశారు.తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ దండెం లాలయ్య కుమార్ ఫిర్యాదు మేరకు ఏజే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో నవంబర్ 6న ఎఫ్ఐఆర్ నంబర్ 832/2026 నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని 318(4), 319(2) సెక్షన్లతో పాటు తెలంగాణ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టం-1968లోని 20(అఅ), 21, 22 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు కౌన్సిల్ వెల్లడించింది.వైద్య అర్హతలు లేకుండా వైద్యం చేయడం, తప్పుడు గుర్తింపుతో వైద్యులుగా చలామణి కావడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తుందని మెడికల్ కౌన్సిల్ హెచ్చరించింది. ప్రజలు వైద్యం చేయించుకునే ముందు సంబంధిత వైద్యుల విద్యార్హతలు, మెడికల్ కౌన్సిల్ నమోదు వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించింది.అనధికారిక వైద్య కేంద్రాలు, నకిలీ వైద్యుల సమాచారం తెలిస్తే 9154382727 నంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరింది. ప్రజారోగ్య పరిరక్షణే తమ ప్రథమ కర్తవ్యమని, అర్హతలు లేకుండా వైద్యం నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ స్పష్టం చేసింది.

దివ్యాంగ చిన్నారుల గుర్తింపునకు
ప్రశస్త యాప్‌పై శిక్షణ



- విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించి ప్రత్యేక సహకారం అందించాలి
- ఎంఈఓ జగపతి

భద్రాద్రి కొత్తగూడెం,జోర్దార్ ప్రతినిధి:దమ్మపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్యాశాఖ ప్రవేశపెట్టిన ప్రశస్త యాప్‌పై మండల స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ జగపతి మాట్లాడుతూ.. 4 నుంచి 18 ఏళ్ల వయస్సు గల దివ్యాంగ చిన్నారులను గుర్తించేందుకు అన్ని యాజమాన్య పాఠశాలల్లో స్క్రీనింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక శిక్షణ, సహకారం అందించి సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యలో రాణించేలా కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయులు కే. పద్మ, ఎస్. కనకదుర్గ, రవికిరణ్ ప్రశస్త యాప్ వినియోగం, విద్యార్థుల గుర్తింపు, స్క్రీనింగ్ ప్రక్రియపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో 23 సైబర్ ఫిర్యాదులు

- అదిలాబాద్ ఎస్పీ



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి: సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలతో ప్రజల డబ్బును కాజేస్తున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఆన్‌లైన్ కొనుగోళ్లు, యూపీఐ లావాదేవీలు, ఫేక్ పెట్టుబడి పథకాలు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. గత వారం రోజుల వ్యవధిలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 23 సైబర్ ఫిర్యాదులు నమోదైనట్లు తెలిపారు. ఆన్లైన్ మోసాలను బాధితులు ధైర్యంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరడం జరిగింది.

రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీల్లో
కమలాపూర్ విద్యార్థిని సత్తా

- గోల్డ్ మెడల్ కైవసం!
- జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శనిగరం గ్రామానికి చెందిన సంగం తాన్సిస్



కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి:రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీల్లో కమలాపూర్ మండలానికి చెందిన విద్యార్థిని అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన సంగం తాన్సిస్ 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచింది.

హైదరాబాద్‌లోని తెల్లాపూర్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో తాన్సిస్ తన ప్రతిభను చాటుతూ ప్రత్యర్థులను అధిగమించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. ఈ విజయంతో డిసెంబర్‌లో గోవాలో నిర్వహించనున్న జాతీయస్థాయి షూటింగ్ పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల శనిగరం గ్రామస్థులు,
విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.జాతీయ స్థాయి పోటీల్లోనూ విజయం సాధించి మరిన్ని పతకాలు సాధించాలని పలువురు ఆకాంక్షిస్తూ తాన్సిస్‌ను అభినందించారు.

మండల ప్రజలకు సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్
దీపావళి శుభాకాంక్షలు



మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:దీపావళి పండుగను పురస్కరించుకుని మొగుళ్లపల్లి గ్రామంతో పాటు మండల ప్రజలందరికీ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, మొగుళ్లపల్లి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ప్రజలందరూ పండుగను సురక్షితంగా జరుపుకోవాలని కోరారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు
లబ్ధిదారుల కుటుంబాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం!



- ఇల్లందకుంటలో ముష్కం కోమల ఇంట్లో దీపావళి వేడుకలు.. పాల్గొన్న సర్పంచ్ దార సురేష్, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా

ఇల్లందకుంట జోర్దార్ ప్రతినిధి:పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు వారి జీవితాల్లో ఆనందం, వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం ఇల్లందకుంట గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు ముష్కం కోమల నివాసంలో దీపావళి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దార సురేష్, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా, ఎంపీఓ రాజేశ్వరరావు హాజరై లబ్ధిదారు కుటుంబంతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దార సురేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పేద కుటుంబాలకు కేవలం నివాసం మాత్రమే కాదని, వారి ఆత్మగౌరవానికి, భద్రతకు ప్రతీక అని అన్నారు. సొంతింటి కల నెరవేరిన కుటుంబాల్లో పండుగ సంతోషాన్ని పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా గ్రామపంచాయతీ తరపున కృషి చేస్తామని తెలిపారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు చేరుకుని పండుగ వేడుకల్లో పాల్గొనడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని సర్పంచ్ దార సురేష్ పేర్కొన్నారు.

డ్రగ్స్‌కు చిన్న వయసు నుంచే దూరంగా ఉండాలి

- విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలు.. అప్రమత్తతే రక్షణ
- న్యూ మిలియన్ పాఠశాలలో 'ట్రూత్ అబౌట్ డ్రగ్స్' అవగాహన సదస్సు



జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి:మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సమాజానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని, విద్యార్థులు చిన్న వయసు నుంచే డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జాతీయ క్రీడాకారుడు డాక్టర్ ఎన్. దిలీప్ రావు సూచించారు.యునైటెడ్ నేషనల్ ఓటర్ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక న్యూ మిలియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు 'ట్రూత్ అబౌట్ డ్రగ్స్' పేరుతో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిలీప్ రావు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబ సంబంధాలు, సామాజిక జీవనం కూడా చిన్నాభిన్నమవుతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశలో మాదక ద్రవ్యాల అలవాట్లకు బానిసైతే భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతుందని హెచ్చరించారు.ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా చదువు, క్రీడలు, లక్ష్య సాధనపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండటంతో పాటు తమ స్నేహితులకు, సమాజానికి కూడా చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. హేమలత, స్థానిక ఎస్ఐ ఎన్. రవి, న్యూ మిలియన్స్ పాఠశాల కరస్పాండెంట్ ముప్పట్ల తిరుపతిరెడ్డి,
ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి, తెలంగాణ అధికార ప్రతినిధి కొంగంటి ఆర్. రాజ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మీసాల విజయ్, హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు పైడయ్య, జమ్మికుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు బైరి రవీందర్, పార్లపల్లి వెంకటేశ్వర్లు, సామల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల
ఇళ్లలో దీపావళి వేడుకలు


వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని వికారాబాద్ పట్టణంలోని 10 వ వార్డు అనంతగిరిపల్లిలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్ అర్థ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని అన్నారు. ఇళ్లు మంజూరు కానివారు కౌన్సిలర్ సహకారంతో మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, హౌసింగ్ ఏఈ శివశంకర్, వార్డు అధికారి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి
9 మంది అరెస్ట్

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేసి పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నట్లు హైదరాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాట్రపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట స్థావరం ఏర్పాటు చేసుకోని జూదం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఈ దాడి చేపట్టారు. సంఘటన స్థలంలో పేకాడుతూ పట్టుబడ్డ తొమ్మిది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 11,400 నగదు తో పాటు తొమ్మిది సెల్ ఫోన్లు ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

తెలంగాణ దేవాదాయ శాఖలో అధికారుల కొరత
ఆలయాల నిర్వహణ గాడి తప్పుతోందా?

- ఒక్కో ఈవోపై రెండు నుంచి ఆరు ఆలయాల అదనపు బాధ్యతలు.. విధుల నిర్వహణలో తీవ్ర ఒత్తిడి
- ఖాళీగా అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు.. పర్యవేక్షణ కరువైందంటూ ఆరోపణలు



హైదరాబాద్, జోర్దార్ ఎండోమెంట్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో అధికారుల కొరత, అదనపు బాధ్యతలు, పర్యవేక్షణ లోపాలు ఆలయాల నిర్వహణపై ప్రభావం చూపుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆలయాలకు పూర్తిస్థాయి కార్యనిర్వాహణ అధికారులు లేకపోవడంతో ఉన్నతాధికారులు ఇతర ఆలయాల బాధ్యతలను కూడా వారికి అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఒక్కో కార్యనిర్వాహణ అధికారి రెండు నుంచి ఆరు ఆలయాల వరకు అదనపు బాధ్యతలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ఒక్క అధికారికి పలు ఆలయాల బాధ్యతలు

ఒకే అధికారి పలు ఆలయాలను పర్యవేక్షించాల్సి రావడంతో ఏ ఆలయానికి పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేకపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఉన్న విధులతో పాటు అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి రావడంతో పరిపాలనా పనులు, ఆలయాల పర్యవేక్షణ, సిబ్బంది హాజరు, భక్తులకు అందించే సేవలపై ప్రభావం పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఒక అధికారి పరిధిలో 70కి పైగా ఆలయాలు ఉండటంతో క్షేత్రస్థాయి పర్యటనలు సైతం భారంగా మారుతున్నాయని సమాచారం.

ఖాళీ పోస్టులతో ఇన్‌చార్జీల పాలన

ఉమ్మడి పది జిల్లాల్లో అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు ఉన్నప్పటికీ పలు జిల్లాల్లో అవి ఖాళీగా ఉండటంతో ఇన్‌చార్జీలతోనే పరిపాలన కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అర్హత కలిగిన అధికారుల నియామకానికి బదులుగా సూపరింటెండెంట్లకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో పర్యవేక్షణ వ్యవస్థ ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

పర్యవేక్షణ ఎక్కడ?

హైదరాబాద్, వరంగల్ ప్రాంతాల్లోని డిప్యూటీ కమిషనర్ల స్థాయిలోనూ క్షేత్రస్థాయి పర్యవేక్షణ మరింత పెరగాల్సిన అవసరం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అసిస్టెంట్ కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తూ ఆలయాల పరిస్థితులను పరిశీలించాలని, పర్యటనల వివరాలు, తనిఖీ నివేదికలను క్రమం తప్పకుండా సమీక్షించాలని పలువురు కోరుతున్నారు.మరోవైపు ఆలయాల్లో పనిచేస్తున్న కింది స్థాయి సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా? భక్తులకు అవసరమైన సేవలు అందుతున్నాయా? అన్న అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొరవడుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు ఆదాయ సంబంధిత వ్యవహారాలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నప్పటికీ వీటిపై అధికారిక వివరణ రావాల్సి ఉంది.

శాఖ ప్రక్షాళనకు సామాజికవేత్తల డిమాండ్

గత రెండేళ్లుగా దేవాదాయ ధర్మాదాయ శాఖలో అవినీతి, అక్రమాలపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపి ఆలయాల పరిపాలనను ప్రక్షాళన చేయాలని సామాజికవేత్తలు కోరుతున్నారు. ఖాళీగా ఉన్న అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు, ఇన్‌చార్జీల వ్యవస్థకు స్వస్తి పలికి అర్హులైన అధికారులను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో పరిపాలనా బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారుల పనితీరును సమీక్షించాలని, అవసరమైన చోట బదిలీలు చేపట్టాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి శాఖలో ప్రక్షాళన చర్యలు చేపట్టాలని, ఆలయాల నిర్వహణను గాడిలో పెట్టి భక్తులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సామాజికవేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో దుకాణాల్లో
ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధం



హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి: హైదరాబాద్‌లోని ఉస్మాన్ సెట్ షాపింగ్ కాంప్లెక్స్‌లో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పలు దుకాణాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధమయ్యాయి. విద్యుత్ హెచ్చుతగ్గుల కారణంగా సీసీ కెమెరాలు, టీవీలు, ఫ్యాన్లు, కంప్యూటర్లు దెబ్బతిన్నాయి.ముఖ్యంగా ఇమ్రాన్ ఫ్లవర్ మర్చంట్ దుకాణంలో సుమారు రూ.60 వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.వ్యాపారులు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. కాంప్లెక్స్‌లో పాత వైరింగ్, లూజ్ కనెక్షన్ల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తూ,విద్యుత్ శాఖ అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

హుజురాబాద్ బస్టాండ్‌లో
నాన్‌స్టాప్ బస్సులు ఆపాలి



- తూర్పాటి రాజు

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజురాబాద్ పట్టణంలో ప్రయాణికుల సౌకర్యార్థం నాన్‌స్టాప్ బస్సులను ఆపాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్‌స్టాప్ బస్సులు బస్టాండ్‌లో ఆగకపోవడంతో విద్యార్థులు,ఉద్యోగులు, వృద్ధులు,ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల వేణు, సబ్బం రమేష్,తిప్పబత్తిని రాజు, గంట సంపత్,నరాల రాజశేఖర్,కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులతో
అధికారుల దీపావళి సంబరాలు



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్డీవో జలకుమారి, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో సునీత అన్నారు.శనివారం కాట్రపల్లి గ్రామంలో నిర్వహించిన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో కలిసి దీపాలు వెలిగించి పండుగ జరుపుకున్నారు.ఈ సందర్భంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని, కాట్రపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాండ్ల హైమా బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో
అధిక దిగుబడులు సాధించాలి



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:రైతులు పంటల సాగులో పెట్టుబడులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

హుజూరాబాద్ మండలం ఉప్పల్ నర్సింగాపూర్‌లోని రైతు గూడూరు స్వామిరెడ్డి లోక్‌సత్తా వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏడీఏ సునీత మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలని, వరి కొయ్యకాలను కాల్చకుండా నేలలో కలియదున్ని భూసారాన్ని కాపాడాలని సూచించారు.
కేవీకే శాస్త్రవేత్త విజయ్ మాట్లాడుతూ వరితో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పెంచుకోవాలన్నారు.
హుజూరాబాద్ ఏవో భూమిరెడ్డి ఆయిల్‌పామ్‌లో అంతర పంటల సాగు గురించి వివరించగా,జమ్మికుంట ఏవో ఖాదర్ హుస్సేన్ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలని సూచించారు.
అనంతరం రైతు గూడూరు స్వామిరెడ్డిని సన్మానించారు.ఈకార్యక్రమంలో ఏఈఓ నిఖిల్ కుమార్,ఆత్మ ఏటీఎం స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

బాలిస్టిక్ మిస్సైల్స్‌పై పరిమితిని ఎత్తేశాం
ఇరాన్ కీలక ప్రకటన..!

బాలిస్టిక్ క్షిపణుల పరిధిపై విధించుకున్న 2,000 కిలోమీటర్ల స్వీయ పరిమితిని ఎత్తివేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ప్రకటించింది. దాంతో మరింత దూరంలోని లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను అభివృద్ధి చేసేదిశగా ఇరాన్ అడుగులు వేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇజ్రాయెల్ అమెరికా ల దాడులకు హద్దుల్లేని ప్రతిదాడులు చేద్దామని ఇరాన్ సేనలకు సుప్రీంలీడర్ మొజ్తబా ఖమేనీ పిలుపునిచ్చారు.
ఈ క్రమంలోనే ఇరాన్ తాజా ప్రకటన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. క్షిపణుల పరిధికి సంబంధించిన పరిమితులు తొలగిపోయాయని, ఈ సామర్థ్యాలను తాము ఆచరణలో ప్రదర్శిస్తామని జనరల్ హెచ్‌స్సేన్ మొహెబ్బి మీడియా సమావేశంలో వెల్లడించారు. కాగా, 2,000 కిలోమీటర్లకుపైగా దూరం వెళ్లగల బాలిస్టిక్ క్షిపణులు ఇరాన్ వద్ద ఉన్నట్లు అధికారిక సమాచారమేమీ లేదు. ఈ రెండు వేల కిలోమీటర్ల పరిధి కిందకు మొత్తం అరేబియా ద్వీపకల్పంతోపాటు ఈజిప్టలోని చాలావరకు భూభాగం, గ్రీస్, బాల్కన్‌లోని కొన్ని ప్రాంతాలు వస్తాయి.
అయితే ఇరాన్ తన అంతరిక్ష కార్యక్రమానికి సంబంధించిన సాంకేతికతను ఖండాంతర బాలిస్టిక్ క్షిపణుల రూపకల్పనకు ఉపయోగించుకునే అవకాశాలు లేకపోలేదని అమెరికా చెబుతున్నది. యెమెన్ రాజధాని సనా సమీపంలోని అల్-షరియా ప్రాంతంలో జరిగిన వైమానిక దాడిలో 22 మంది మృతి చెందారని హౌతీ తిరుగుబాటుదారుల ఆధ్వర్యంలోని ఆరోగ్యశాఖ ప్రకటించింది. మరో 30 మంది గాయపడ్డారని తెలిపింది. వారిలో చాలా వరకు మహిళలు, చిన్నారులే ఉన్నారని పేర్కొన్నది.సౌదీ అరేబియానే ఈ దాడులకు పాల్పడిందని ఆరోపించింది. దక్షిణ యెమెన్‌లోని ఓ మార్కెట్‌పై జరిగిన దాడుల్లో 30 మంది ప్రాణాలు కోల్పోయారని హౌతీలు ప్రకటించిన ఒక రోజు తర్వాత ఈ దాడులు జరిగాయి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి వేడుకలు

- నియోజకవర్గంలో 2,500 ఇళ్ల నిర్మాణాలు పూర్తి
ఓడితల ప్రణవ్



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఓడితల ప్రణవ్ అన్నారు. శనివారం ధర్మరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ధర్మరాజుపల్లిని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గుడిసెలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని,అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు, కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈ నెల 19 నుంచి ఉచిత చీరల పంపిణీ - రేషన్ కార్డుంటే చాలు - ఈసారి రంగు మారింది



హైదరాబాద్:తెలంగాణలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. దీనిని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాజధాని శివార్లలోని మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.చీరల పంపిణీ పథకానికి రూ.334 కోట్లు కేటాయింపు

రాష్ట్రంలో 2026 సంవత్సరానికి ఉచిత చీరల పంపిణీ పథకం కోసం ప్రభుత్వం రూ.334 కోట్లను కేటాయించింది. గతంలో చీరలు పాల పిట్ట రంగులో ఉండగా, ఈసారి ఎరుపు జరీ అంచుతో కూడిన చిలక పచ్చ రంగును ఎంపిక చేశారు. ఏప్రిల్ నుంచి సిరిసిల్లతో పాటు మరో 13 కేంద్రాల్లో చీరల ఉత్పత్తి ప్రారంభమైంది. మొత్తం 95 లక్షల మందికి పంపిణీ చేయాలన్న లక్ష్యంతో, ఇప్పటి వరకు 65 లక్షల చీరలను తయారు చేశారు.ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొనిఈ చీరలను ఇప్పటికే జిల్లాలకు పంపారు. దాదాపు 2 నెలల క్రితమే సగానికి పైగా చీరలు సిద్ధమైనప్పటికీ, దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 19న చీరలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో దీనికి ఆమోదం తెలిపారు.చీరల పంపిణీ కోసం ప్రత్యేక యాప్తెల్ల రేషన్?కార్డులు ఉన్న కుటుంబాల్లోని మహిళలకు వారం రోజుల పాటు ఈ చీరలను పంపిణీ చేయనున్నారు. చీరల పంపిణీ కోసం ఓ ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేశారు. మహిళలు పంపిణీ కేంద్రాలు లేదా ఇళ్ల వద్ద పంచాయతీ అధికారులకు తమ ఆధార్ కార్డులను చూపించాలి. యాప్ ద్వారా ఫొటో తీసి, వివరాలను ధ్రువీకరించిన తర్వాత చీరలను పంపిణీ చేస్తారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది, సెర్ప్? ఉద్యోగులకు ప్రభుత్వం పంపిణీ బాధ్యతలను అప్పగించింది.అధికారులకు సూచనలు ఇందిరమ్మ చీరల పంపిణీపై ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. అర్హులైన మహిళందరికీ ఇందిరమ్మ చీరను అందించాలని అధికారులకు తెలిపారు. మహిళలకు ఇచ్చే చీరల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడొద్దని స్పష్టం చేశారు. సాంకేతికతను మహిళలకు ఇచ్చే చీరల నాణ్యత విషయంలో వినియోగించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

పాత గుడ్డలతో తయారు చేసిన బెడ్ షీట్స్‌ను రేవంత్ రెడ్డి మనవడు కప్పుకుంటాడా..?



హైదరాబాద్ :గురుకుల టెండర్లను టెస్కో ద్వారానే ఇవ్వాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్లజ్జగా, నిస్సిగ్గుగా ఒక దోపిడీ వ్యవస్థను ఎట్ల నడుపుతుందనడానికి సోదాహరణంగా మీకు పత్రికా సమక్షంలో ఇవన్నీ ముందు పెట్టామన్నారు.మన చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రం (కార్పెట్). మరమగ్గాల మీద పాత వస్త్రాలను రీసైకిల్ చేసి తద్వారా యార్‌ను తయారు చేసిన వస్త్రం. దాదాపు ఇది రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది పేదింటి బిడ్డలకు కార్పెట్లుగా ఇచ్చే పథకం ద్వారా అటు చేనేత కార్మికుల నుంచి ఇటు మఫత్‌లాల్ గుజరాత్‌కు చెందిన కంపెనీ, రకరకాల కంపెనీల దగ్గర నుండి తీసుకున్నారు. వాళ్లేమో సిల్క్ మిక్స్‌డ్ రీసైకిల్డ్‌తో తయారు చేసిన కార్పెట్ ఒకటి.. మన తెలంగాణ చేనేత కార్మికులు కష్టించి సాంచల మీద గంటల తరబడి కాళ్లు, చేతులు ఆడిస్తూ వాళ్లకున్న సృజనా త్మకత, మేధా శక్తిని మొత్తం కలగలిపి తయారు చేసిన కార్పెట్ ఇంకోటి.. ఇంకోటేమో బొచ్చు అంటుకుంటదని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ వివరించారు.

రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్‌రెడ్డికి మెమొరీ లాస్.



హైదరాబాద్ : రేవంత్ రెడ్డి తమ్ముళ్లకు ఇంత ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చినయ్ బీఆర్ ఎస్ నాయకులు మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తమ్ముళ్ల ఆస్తుల గురించి అసలు విషయం చెప్తా మీకు.. 2023లో బిజినెస్ స్టాండర్డ్ పేపర్‌లో వచ్చిన జాబితా ఇది.. హెచ్ డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక నోటీస్ ఇచ్చింది. పేపర్‌లో ఎగవేతదారులది నోటీస్ ఎప్పుడొస్తది.. మొదట సమాచారమిస్తరు.. ఒకసారి ,రెండుసార్లు ఫోన్ చేస్తరు బ్యాంకుల వాళ్లు నువ్వు అప్పు తీసుకున్నవ్.. పైసలు కట్టు అంటరు. తర్వాత మెయిల్స్ వస్తది.. ఆ తర్వాత మనుషులను పంపుతరు.. ఆ తర్వాత ఇట్లా పేపర్లు వస్తయన్నారు.అనుముల కొండల్ రెడ్డి ఇంటికి నోటీస్ పెట్టారు.. రూ.2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. గచ్చిబౌలి, శేరిలింగంపల్లిలోని 300 గజాల జాగా తనఖా పెట్టి రూ.2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. ఎప్పుడిస్తవ్ వాపస్ అని హెచ్‌డీఎఫ్‌సీ ఇంత పెద్ద అడ్వర్టైజ్‌మెంట్ వేసిందని మన్నె క్రిశాంక్ తెలిపారు. 2023లో మీరు తీసుకున్న రూ.2.89 కోట్లు అప్పు తీర్చడానికి డబ్బులు లేవు కానీ.. ఇవాళ మీరు 50 వేల కోట్ల ఆస్తులు ఎట్లా నిర్మాణం చేస్తరు.. ఎట్లా రక్షణ వైమానిక శాఖ చైర్మన్ అయిపోతవు.. ఎట్లా నీకు రూ.200 కోట్ల జాగాను ప్రభుత్వం ఇస్తది.. ఇంకా దారుణమేంటంటే.. ఇది 2025 కోర్టు డాక్యుమెంట్.. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ వర్సెస్ అనుముల కొండల్ రెడ్డి బ్రదర్ ఆఫ్ చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి. ఈ ఆర్డర్ వచ్చింది 2025 నవంబర్ 26. ఈ కేసు ఏంటంటే..రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి ఇన్‌కం ట్యాక్స్ ఎగ్గొట్టేసి.. ఇన్‌కం ట్యాక్స్ కట్టకుండా కొన్ని సంవత్సరాలు దాటవేస్తుంటే.. ఆస్తులు పెరుగుతుంటే ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ కేసు వేశారు.


బీఈడీ కళాశాలలో 'సర్టిఫికెట్' మాయాజాలం!

- విద్యార్థులు వచ్చేది లేదు.. బోధన జరిగేది లేదు
- కాగితాలకే పరిమితమైన అధ్యాపకులు..

నిబంధనలకు విరుద్ధంగా వసూళ్ల ఆరోపణలు

- తరగతులు, హాజరు, బోధనా అభ్యాసంపై

అధికారుల ఆకస్మిక తనిఖీకి డిమాండ్



(పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి)

ఉపాధ్యాయులను తీర్చిదిద్దాల్సిన బీఈడీ శిక్షణ కళాశాలే నిబంధనలకు తిలోదకాలు ఇస్తోందన్న ఆరోపణలు పెద్దపల్లి పట్టణంలో కలకలం రేపుతున్నాయి. విద్యార్థులకు క్రమం తప్పకుండా తరగతులు నిర్వహించడం, బోధనా పద్ధతులపై శిక్షణ ఇవ్వడం, పాఠ్య ప్రణాళిక రూపొందించడం, ప్రాక్టికల్స్, పాఠశాలల్లో బోధనా అభ్యాసం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా.. ఇవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల హాజరు విషయంలోనూ అక్రమాలకు పాల్పడుతూ, తరగతులకు హాజరు కాకుండానే బీఈడీ పూర్తి చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి.

తరగతులకు దూరంగా.. పరీక్షలకు మాత్రం దగ్గరగా!

బీఈడీ కోర్సులో చేరిన విద్యార్థులు నిర్దిష్ట హాజరుతో తరగతులకు హాజరై శిక్షణ పొందాల్సి ఉంటుంది. విద్యా మనోవిజ్ఞానం, బోధనా పద్ధతులు, పాఠ్య ప్రణాళిక, ప్రాక్టికల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, పాఠశాలల్లో బోధనా అభ్యాసం వంటి అంశాల్లో ప్రత్యక్ష శిక్షణ పొందడం కోర్సులో కీలకం. అయితే పెద్దపల్లి పట్టణంలోని ఓ బీఈడీ కళాశాలలో కొందరు విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతున్న దాఖలాలు కనిపించకపోయినా. రికార్డుల్లో మాత్రం హాజరు నమోదవుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో అసలు తరగతులు నిర్వహిస్తున్నారా? విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రవేశాల నుంచి పరిశోధనా గ్రంథం వరకు అదనపు వసూళ్లా?

కళాశాలలో ప్రవేశాల సమయంలోనే కాకుండా కౌన్సెలింగ్, రికార్డులు, దుస్తులు, బోధనా అభ్యాసం, సహపాఠ్య కార్యక్రమాలు, పరిశోధనా గ్రంథం తదితర పేర్లతో నిర్దిష్ట రుసుములకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నాలుగో సెమిస్టర్ విద్యార్థుల నుంచి పరిశోధనా గ్రంథం పేరుతో ఒక్కొక్కరి వద్ద రూ.3 వేల చొప్పున వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థులే స్వయంగా రూపొందించాల్సిన పరిశోధనా గ్రంథాలను గతంలో తయారైన వాటిలో పేర్లు, అట్టలు మార్చి అందిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

అధ్యాపకులు ఉన్నారా.. కాగితాల్లోనేనా?

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఇతర సిబ్బంది తప్పనిసరిగా ఉండాలి. నిబంధనల ప్రకారం సుమారు 17 మంది అధ్యాపకులు అవసరమని సమాచారం. అయితే కళాశాలలో అవసరమైన స్థాయిలో బోధనా సిబ్బంది అందుబాటులో లేరని, ఉన్నట్లు చూపిస్తున్న కొందరు అధ్యాపకులు రికార్డులకే పరిమితమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారు వాస్తవంగా విధులకు హాజరవుతున్నారా? వారి విద్యార్హతలు ఏమిటి? ఎప్పుడు నియమించారు? కళాశాలలో ఎంతకాలంగా పనిచేస్తున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

ఉద్యోగం చేస్తూ.. రెగ్యులర్ విద్యార్థులుగా?

కళాశాలలో బీఈడీ చదువుతున్న కొందరు విద్యార్థులు మరోవైపు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూనే రెగ్యులర్ విద్యార్థులుగా కొనసాగుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అదే సమయంలో ప్రభుత్వ రీయింబర్సుమెంట్ ప్రయోజనాలు పొందుతున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే విద్యార్థుల హాజరు, కళాశాల ప్రవేశ రికార్డులు, తరగతుల నిర్వహణ వివరాలు, రీయింబర్సుమెంట్ దరఖాస్తులు, సంబంధిత పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఆకస్మిక తనిఖీ చేస్తే అసలు విషయం వెలుగులోకి!

కళాశాలకు అనుమతులు, గుర్తింపులు, విశ్వవిద్యాలయ అనుబంధం ఉన్నప్పటికీ.. నిబంధనల ప్రకారం కార్యకలాపాలు కొనసాగుతున్నాయా లేదా అన్నది కీలకంగా మారింది. ముఖ్యంగా విద్యార్థుల హాజరు, అధ్యాపకుల హాజరు, తరగతుల నిర్వహణ, బోధనా అభ్యాసం, ప్రాక్టికల్స్, పరిశోధనా గ్రంథాలు, ఫీజుల వసూళ్లు, రీయింబర్సుమెంట్ వివరాలపై అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

డిఫెన్స్ మద్యం అక్రమ దందాలో భార్యాభర్తలు.. ఆల్వాల్‌లో గుట్టురట్టు



హైదరాబాద్, నవంబర్ 7: నగరంలోని ఆల్వాల్‌లో డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. మాజీ సైనికుల కోటా మద్యం బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. డిఫెన్స్ క్యాంటీన్ల నుంచి తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈరోజు(శనివారం) ఆల్వాల్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ రెండు కేసుల్లో మొత్తం 163 డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.2.11 లక్షలు ఉంటుందని అంచనా.మొదటి కేసులో సరస్వతీనగర్ లోతుకుంటలో మన్యం నాగప్రసన్న, రామాంజనేయులు ఇంట్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాలపై సమాచారంతో ఈ దాడులు చేపట్టారు. ఇంట్లో నుంచి దాదాపు 96 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. భర్త రామాంజనేయులు డిఫెన్స్ క్యాంటీన్ నుంచి మద్యం తీసుకొస్తుండగా.. వాటిని భార్య నాగప్రసన్న విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. భార్య నాగప్రసన్నను అరెస్ట్ చేసి... మద్యం అక్రమంగా విక్రయిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో నిందితులను ఆల్వాల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అధికారులు అప్పగించారు. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ అధికారులు.. డిఫెన్స్ కోటా మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భార్యను హత్య చేసి గోదావరిలో పడేసిన ఏఆర్ కానిస్టేబుల్.. అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 7:

భార్యను అతికిరాతకంగా హత్య చేసిన ఏఆర్ కానిస్టేబుల్‌ను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రోహిత్ రాజు (శనివారం) మీడియాకు వెల్లడించారు. కొత్తగూడెం ప్రగతినగర్‌లో నివాసముంటున్న ఏఆర్ కానిస్టేబుల్ బొడా నరేందర్ ఈనెల 3న భార్య భవానిని హత్య చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆపై మృతదేహాన్ని గోదావరి నదిలో పడేసినట్లు చెప్పారు. అతడు ఉంటున్న అద్దె ఇంట్లో భార్య గొంతును చున్నీతో బిగించి చంపేశారని అన్నారు. తండ్రి బొడా హరిలాల్ సహాయంతో ద్విచక్ర వాహనంపై డెడ్‌బాడీని తీసుకెళ్లి భద్రాచలం బ్రిడ్జి వద్ద గోదావరిలో పడేసినట్లు వెల్లడించారు.మృతదేహాన్ని తీసుకెళ్తున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయినట్లు ఎస్పీ తెలిపారు. ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అన్నారు. గోదావరిలో భవాని మృతదేహాన్ని గుర్తించి శవ పరీక్ష నిమిత్తం భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. అలాగే నిందితుడు నరేందర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం నిందితుడి తండ్రి బొడా హరిలాల్ పరారీలో ఉన్నాడని.. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు.ఈ కేసు వేసినప్పుడు ఎందుకు కట్టలేదు.. ఎందుకు అప్పీలు చేయలేదని అంటే కారణం ఏం చెప్పారో తెలుసా..? రేవంత్ రెడ్డి తమ్ముడు రక్షణ వైమానిక శాఖ చైర్మన్, టెసరాక్ట్ కంపెనీ చైర్మన్, కొండల్

ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్ - ఈసారి ఒక్కో పరీక్షకు 2 రోజుల వ్యవధి!



హైదరాబాద్:ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్? విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించే దిశగా వార్షిక పరీక్షల మధ్య వ్యవధి పెంచాలని సర్కారు ప్రాథమికంగా నిర్ణయించింది. ప్రస్తుతం ఒకరోజు ప్రథమ, మరో రోజు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తుండడంతో ప్రతి ఎగ్జామ్?కు కనీసం ఒకరోజు వ్యవధి లభిస్తోంది. అయితే దీన్ని 2 రోజులకు పెంచాలన్నది ప్రభుత్వ యోచన.

ఈ మేరకు సాధారణ పద్ధతిలో ఒక టైమ్? టేబుల్, ఒక్కో పరీక్షకు 2 రోజుల వ్యవధితో మరో షెడ్యూల్?ను ఇంటర్? బోర్డ్? ప్రతిపాదించింది. దీనివల్ల పాఠ్యాంశాల పునశ్చరణకు సమయం లభిస్తుందని, విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తారని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. ఈ మేరకు వ్యవధి ఉండే టైమ్? టేబుల్?కు ఆమోదం లభించవచ్చని సమాచారం. వచ్చే ఏడాది ఫిబ్రవరి 24న పరీక్షలు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.ఎక్కువ వ్యవధి వల్లే ఫలితాల్లో ఉత్తీర్ణతగత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలు మార్చి 14న ప్రారంభమై ఏప్రిల్ 13న ముగిశాయి. నెల రోజుల సమయం తీసుకున్నారు. పండుగలు రావడంతో ఒకటి రెండు సబ్జెక్టులకు నాలుగైదు రోజుల వ్యవధి కూడా లభించింది. పదో తరగతికి అంత వ్యవధి అవసరం లేదన్న విమర్శలు, ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైనా విద్యాశాఖ వెనక్కి తగ్గలేదు. దాని కారణంగానే 95.15 శాతం మంది ఉత్తీర్ణుల య్యారని, అంతకు ముందు సంవత్సరంతో పోల్చుకుంటే ఉత్తీర్ణత 2.37 శాతం విద్యాశాఖ సమర్థించుకుంది.ఇప్పుడు రాయబోయే ఇంటర్?లోనూ పరీక్షల వ్యవధి పెంచాలన్నది విద్యాశాఖ ఆలోచన. ఇంటర్ విద్యార్థుల్లో ఎక్కువ మంది డిసెంబర్ లేదా సంక్రాంతి పండుగ వరకు జేఈఈ, నీట్? పరీక్షలకు సిద్ధమవుతుంటారు. వార్షిక పరీక్షల మధ్య వ్యవధి ఉండటం వల్ల విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సులభమవుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు పదో తరగతి పరీక్షల మధ్య వ్యవధిని కుదించాలని టీచర్లు కోరుతున్నారు. విద్యార్థులకు నిపుణుల సూచనలివేవిద్యార్థులు పరీక్షలకు ముందు ఆందోళనకర విషయాలకు ప్రాధాన్యం ఇవ్వొద్దు. ఒత్తిడికి గురికావొద్దు. పరీక్షలను సులువుగా రాస్తామనే భావనతో ముందుకు సాగాలి. ముందుగా కఠిన అంశాలపై దృష్టి పెట్టాలి. పునశ్చరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఏయే పాఠ్యాంశాలు చదివితే ఎక్కువ మార్కులు వస్తాయో వాటిపై దృష్టి పెట్టాలని అధ్యాపకులు సూచిస్తున్నారు. లక్ష్యం మరవకుండా నిత్యం సాధన చేస్తే శతశాతం ఫలితాలు వస్తాయని చెబుతున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం
ఆదివారం, నవంబర్ 08 2026

ప్రజల మధ్య ప్రజా నాయకుడు







- ఘనంగా మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ జన్మదిన వేడుకలు
- రక్తదాన శిబిరం.. విద్యార్థులకు అన్నదానం..
- ఆలయంలో ప్రత్యేక పూజలు

జమ్మికుంట,జోర్దార్ ప్రతినిధి:జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాసేవకు ప్రాధాన్యమిస్తూ తన జన్మదిన వేడుకలను సామాజిక సేవా కార్యక్రమాల మధ్య జరుపుకున్నారు.

ఈ సందర్భంగా జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీ సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు, భోజనం పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.

అలాగే అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ బొమ్మలగుడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ప్రజలతో మమేకమై, ప్రతి కుటుంబంలో ఒకరిగా ఆప్యాయతను పంచుకుంటూ నిత్యం ప్రజా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే నాయకుడిగా మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్‌ను పలువురు అభివర్ణించారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలుగా నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

చర్మం నలుపు రంగులో ఉంటే అనారోగ్యంగా ఉన్నట్లా

అపోహల గురించి నిపుణులు ఏం చెబుతున్నారు..?

దేశంలో తరతరాలుగా అందమైన చర్మం అంటే తెల్లగా ఉండడమే అనే భావన బలంగా నాటుకు పోయింది.

ఈ ఆలోచన అందం గురించిన అభిప్రాయాలనే కాకుండా, చర్మ ఆరోగ్యంపై వైద్యపరమైన చర్చలను కూడా ప్రభావితం చేసింది. చర్మం రంగులో కనిపించే ప్రతి మార్పునూ అర్థం చేసుకోవాల్సిన విషయంగా కాకుండా, సరిచేయాల్సిన లోపంగా చూసే పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. చర్మానికి సహజంగా రంగునిచ్చే మెలనిన్ లోపం కాదు. ఇది ప్రతి ఆరోగ్యకరమైన చర్మంలో ఉండే సహజ రక్షణ పదార్థం. వ్యక్తుల ను బట్టి దీని పరిమాణం మారుతుంది. కాబట్టి చర్మాన్ని తెల్లగా మార్చుకోవడం లక్ష్యం కాకూడదు.

చర్మం ఆరోగ్యంగా, సమతుల్యంగా, దృఢంగా ఉండడమే అసలైన లక్ష్యం. ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే భారతదేశంత్‌లో వివిధ రకాల చర్మవర్ణాలు కనిపిస్తాయి. ఇక్కడ చర్మంపై నల్లని మచ్చలు ఏర్పడడం అనేది చాలామంది ఎదుర్కొనే సమస్య.



అందరి చర్మం ఒకేలా ఉండదు..

భారతీయులందరి చర్మం ఒకేలా ఉండదు. ఒకే కుటుంబంలోని ఇద్దరి చర్మాలు కూడా ఎండకు, మొటిమలకు, వాపులకు లేదా ఒకే రకమైన చర్మ సంరక్షణ ఉత్పత్తులకు భిన్నంగా స్పందిస్తుంది. దీనికి జన్యుపరమైన లక్షణాలు, జీవనశైలి, పరిసరాలు కారణమవుతాయి.

ముఖ్యంగా ముదురు చర్మవర్ణం ఉన్నవారిలో చర్మంపై వాపు లేదా గాయం ఏర్పడిన తర్వాత నల్లని మచ్చలు కనిపించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

మొటిమలు, కీటకాలు కుట్టడం లేదా చిన్నపాటి చర్మపు చికాకు కొన్ని రోజుల్లో తగ్గిపోయినా, వాటి వల్ల ఏర్పడిన నల్లని మచ్చలు వారాలు లేదా నెలల పాటు ఉంటాయిచ్చు. మెలాస్మా, వాపు తగ్గిన తర్వాత ఏర్పడే నల్లని మచ్చలు వంటి సమస్యలతో చాలామంది చర్మ వైద్యులను సంప్రదిస్తుంటారు. దీనర్థం ముదురు చర్మం బలహీనమైనదని కాదు. అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించడం మెలనిన్ ప్రధాన పని. అయితే ఇదే మెలనిన్ కారణంగా చర్మంపై మచ్చలు ఏర్పడినప్పుడు అవి మరింత స్పష్టంగా కనిపించి, తగ్గడానికి ఎక్కువ సమయం పడతాయి.

అందువల్ల సహజ చర్మవర్ణాన్ని మార్చడానికి ప్రయత్నించకుండా, ఎండ, వాపులు, చర్మ సంరక్షణ ఉత్పత్తులకు చర్మం ఎలా స్పందిస్తుందో అర్థం చేసుకోవాలి.

చర్మం నల్లబడితే..

చర్మంపై వాపు లేదా చికాకు ఏర్పడిన తర్వాత ఆ ప్రాంతం నల్లబడడాన్ని వాపు అనంతర అధిక వర్ణద్రవ్యం అంటారు. దీనికి మొటిమలు ఒక సాధారణ ఉదాహరణ. మొటిమ కొద్ది రోజుల్లో తగ్గిపోయినా, అది వదిలిన మచ్చ మాత్రం నెలల పాటు ఉండే అవకాశం ఉంటుంది. చర్మంలో మెలనిన్‌ను ఉత్పత్తి చేసే కణాలు వాపు కారణంగా చురుకుగా మారడం వల్ల ఇలా జరుగుతుంది. ముదురు చర్మం ఉన్నవారిలో ఈ మచ్చలు మరింత స్పష్టంగా కనిపించి, నెమ్మదిగా తగ్గుతాయి. అందుకే మచ్చలు ఏర్పడిన తర్వాత వాటిని తొలగించడమే కాకుండా, అవి ఎందుకు ఏర్పడుతున్నాయో గుర్తించడం ముఖ్యం. మొటిమలను గిల్లడం, పిండడం వల్ల వాపు మరింత పెరిగి కొత్త మచ్చలు ఏర్పడతాయి. అలాగే చర్మాన్ని అతిగా రుద్దడం, పైపొరను తొలగించే ఉత్పత్తులను అదికంగా ఉపయోగించడం లేదా చర్మం తట్టుకోలేని చికిత్సలు చేయించుకోవడం వల్ల కూడా చికాకు ఏర్పడుతుంది.

చికిత్స పేరుతో అతిగా చేసే పనులే కొన్నిసార్లు మచ్చలు ఏర్పడడానికి కారణమవుతాయి. చర్మ ఆరోగ్యం కోసం దూకుడుగా వ్యవహరించడం కంటే, దాని స్వభావాన్ని అర్థం చేసుకుని సున్నితంగా సంరక్షించడం అవసరం.

మెలనిన్ ఎందుకు తయారవుతుంది..

ఎండ వల్ల చర్మం నల్లబడడం, వడదెబ్బ తగలడం మాత్రమే సమస్యలు కావు. సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు మెలనిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఇప్పటికే మెలాస్మా లేదా వాపు అనంతర మచ్చలతో బాధపడుతున్నవారిలో ఈ కిరణాలు సమస్యను మరింత పెంచుతాయి. అందువల్ల సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షించుకోవడం అనేది వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేయడానికే పరిమితం కాదు. చర్మంపై రంగు సమానంగా ఉండడానికి, మచ్చలు నియంత్రణలో ఉండడానికి కూడా ఇది అవసరం. ఇందుకోసం ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు నీడలో ఉండడం, రక్షణ కల్పించే దుస్తులు ధరించడం, తమ చర్మానికి సరిపోయే సూర్యరశ్మి రక్షణ ఉత్పత్తులను ఉపయోగించడం మంచిది. ఇవి అప్పుడప్పుడు మాత్రమే కాకుండా రోజువారీ అలవాట్లుగా మారాలి.

చర్మ సంరక్షణలో అనేక రకాల ఉత్పత్తులు ఉపయోగించడం కంటే, సరైన పద్ధతులను క్రమం తప్పకుండా పాటించడం ముఖ్యం. తెల్లని చర్మమే ఆరోగ్యకరమైన చర్మం అనే భావనను విడిచిపెట్టాలి. గోధుమ, ఆలివ్, మధ్యస్థ లేదా లేత రంగు.. ఏ చర్మవర్ణమైనా ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం తనను తాను రక్షించుకోవడం, గాయాల నుంచి కోలుకోవడం, పరిసరాల ప్రభావాలను తట్టుకోవడం ఎంత సమర్థవంతంగా చేస్తుందన్నదే ముఖ్యం.

తెల్లగా మారాలనే ఒత్తిడితో కొందరు చర్మాన్ని తెల్లబరిచే పదార్థాలు, కఠినమైన చికిత్సలను ఆశ్రయిస్తున్నారు.

ఇవి చర్మానికి సరిపోకపోతే మరిన్ని సమస్యలు వస్తాయి. చర్మంపై మచ్చలు తగ్గడానికి తొందరపడకుండా, వాటికి కారణమైన వాపులు, ఎండ ప్రభావాలను గుర్తించి ఓపికగా సంరక్షణ తీసుకోవాలి. చర్మం సహజ స్వభావాన్ని గౌరవిస్తూ,

దాని ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే నిజమైన చర్మ సంరక్షణ లక్ష్యం. చర్మాన్ని తెల్లగా మార్చాల్సిన అవసరం లేదు.

దాని స్వభావాన్ని అర్థం చేసుకుని ఆరోగ్యంగా ఉంచుకోవడమే ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు

నగరాల్లో రన్నింగ్ క్లబ్‌లకు పెరుగుతున్న ప్రాధాన్యత

అసలేంటివి,ఎలాంటి లాభాలను అందిస్తాయి..?



నగరాల్లోని పార్కులు, సరస్సుల పరిసరాల్లో ఇప్పుడు రన్నింగ్ క్లబ్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. స్నేహితులతో కలిసి సమయం గడపడం, స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించడం కోసం చాలా మంది వీటిలో చేరుతున్నారు. అయితే, ఈ క్లబ్‌ల వల్ల మరో ముఖ్యమైన ప్రయోజనం కూడా ఉంది. అదే రక్తనాళాల ఆరోగ్యం మెరుగుపడడం. శరీరంలోని ప్రతి భాగానికీ ఆక్సిజన్‌ను అందించే రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి పరుగెత్తడం ఎంతగానో తోడ్పడుతుంది. ముఖ్యంగా సమూహంగా పరుగెత్తడం వల్ల శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

మన శరీరంలోని రక్తనాళాలను రహదారుల వ్యవస్థతో నిపుణులు పోల్చుతున్నారు. గుండె నుంచి కండరాలు, ఇతర అవయవాలకు ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని ధమనులు చేరవేస్తాయి. తిరిగి ఆ రక్తాన్ని గుండెకు తీసుకువచ్చే పని సిరలు చేస్తాయి.

ఈ రక్తనాళాలు వెడల్పుగా, సాగే గుణంతో ఉన్నప్పుడు రక్త ప్రసరణ సులభంగా జరుగుతుంది. అవి గట్టిపడినా, సన్నబడినా గుండెపై ఒత్తిడి పెరుగుతుంది.

దీనివల్ల అధిక రక్తపోటు, గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. నేటి జీవన శైలిలో చాలామంది కార్యాలయాల్లో, వాహనాల్లో, తెరల ముందు గంటల తరబడి కూర్చుంటున్నారు. ఎక్కువసేపు కదలకుండా ఉండడం వల్ల రక్త ప్రసరణ మందగించి గుండె, రక్తనాళాల సమస్యలు వచ్చే అవకాశం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో నడక, పరుగెత్తడం మంచి వ్యాయామాలుగా ఉపయోగపడతాయి.

గుండె ఆరోగ్యానికి..

క్రమం తప్పకుండా పరుగెత్తడం వల్ల ధమనుల లోపలి పొర ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది. తద్వారా రక్తం సులభంగా ప్రవహిస్తుంది. వ్యాయామం చేసేవారిలో రక్తపోటు ఆరోగ్యకరమైన స్థాయిలో ఉండేందుకు అవకాశం ఉంటుంది.

మంచి కొవ్వు స్థాయిలు పెరగడానికి, ధమనుల గోడలపై పేరుకుపోయే హానికరమైన కొవ్వులు తగ్గడానికి కూడా వ్యాయామం సహాయపడుతుంది. బరువు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలోనూ ఇది ఉపయోగపడుతుంది. దీనివల్ల రక్తనాళాలపై ఒత్తిడి తగ్గుతుంది. వ్యాయామంతో గుండె మరింత బలంగా మారి, ప్రతి స్పందనకు ఎక్కువ రక్తాన్ని పంప్ చేయగలుగుతుంది. కాళ్లలోని సిరలకు కూడా పరుగెత్తడం ఎంతో మేలు చేస్తుంది. గుండెకు రక్తాన్ని తిరిగి పంపించడంలో కాలి కండరాలు పంపులా పనిచేస్తాయి. అందుకే వీటిని శరీరంలోని రెండో గుండెగా పిలుస్తారు. నడవడం, పరుగెత్తడం వల్ల ఈ కండరాలు బలపడతాయి. ఫలితంగా కాళ్లలో రక్తం నిలిచిపోవడం, అలసట, వాపు వంటి సమస్యలు తగ్గుతాయి. అనారోగ్యకరమైన సిరల సమస్య తీవ్రం కాకుండా ఉండడానికి, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కాళ్లలో రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గించడానికి కూడా ఇది తోడ్పడుతుంది. అయితే, ఇప్పటికే మందులు వాడుతున్నవారు వైద్యుల సూచన లేకుండా వాటిని ఆపకూడదు.

సమూహంగా పరుగెత్తడం వల్ల లాభాలు..

సమూహంగా పరుగెత్తడం వల్ల శారీరక దృఢత్వం, కండరాల బలం, శక్తి సామర్థ్యం పెరుగుతాయి. బరువు నియంత్రణలో ఉంటుంది. స్నేహితులతో కలిసి బయట సమయం గడపడం వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గి, నిద్ర మెరుగుపడుతుంది. మంచి నిద్ర, ప్రశాంతమైన మనసు రక్తపోటు స్థిరంగా ఉండేందుకు సహాయపడతాయి. అంతేకాదు, నిర్దిష్ట సమయాల్లో క్లబ్ సభ్యులు కలుసుకోవడం వల్ల క్రమం తప్పకుండా వ్యాయామం చేసే అలవాటు ఏర్పడుతుంది. ప్రారంభంలోనే వేగంగా పరుగెత్తకుండా ఉండేందుకు అనుభవం ఉన్నవారు మార్గనిర్దేశం చేస్తారు. ఎవరికైనా అస్వస్థత కలిగితే వెంటనే గుర్తించి సహాయం చేయడానికి తోటి సభ్యులు అందుబాటులో ఉంటారు. తెల్లవారుజామున నిర్వహించే రన్నింగ్ క్లబ్‌ల వల్ల మరో ప్రయోజనం కూడా ఉంది. రాత్రి ఆలస్యంగా మేల్కొని ఉండే అలవాటు తగ్గి, వారాంతాల్లోనూ త్వరగా నిద్రపోయి ఉదయాన్నే వ్యాయామం చేసే అవకాశం ఉంటుంది. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. స్నేహితులతో కలిసి మద్యం లేకుండా సరదాగా సమయం గడిపేందుకు కూడా ఇవి మంచి వేదికలుగా మారుతున్నాయి.

జాగ్రత్తలు తప్పనిసరి..

పరుగెత్తడం ప్రారంభించే ముందు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడినవారు, చాలాకాలంగా వ్యాయామం చేయనివారు, మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యుడిని సంప్రదించాలి. ధూమపానం చేసేవారు, కుటుంబంలో గుండెజబ్బుల చరిత్ర ఉన్నవారు కూడా వైద్య సలహా తీసుకోవాలి. మొదట నడకతో ప్రారంభించి, క్రమంగా పరుగెత్తడం అలవాటు చేసుకోవాలి. వ్యాయామానికి ముందు, తర్వాత ఐదు నుంచి పది నిమిషాల పాటు తేలికపాటి కదలికలు చేయాలి. పరుగెత్తుతున్నప్పుడు ఇతరులతో మాట్లాడగలిగేంత వేగం ఉండాలి. తగినంత నీరు తాగాలి. ఎండ ఎక్కువగా ఉండే మధ్యాహ్నం వేళల్లో కాకుండా తెల్లవారుజామున లేదా సాయంత్రం వ్యాయామం చేయడం మంచిది. శరీరానికి విశ్రాంతి ఇచ్చేందుకు మధ్యలో విరామ రోజులు కూడా ఉండాలి.

ఈ లక్షణాలు కనిపిస్తే అలర్ట్ అవ్వాలి..

పరుగెత్తుతున్నప్పుడు ఛాతీలో నొప్పి, బిగుతుగా అనిపించడం, నొప్పి చేయి, దవడ, మెడ లేదా వీపు వరకు వ్యాపించడం, చల్లని చెమటలు పట్టడం, అసాధారణంగా ఆయాసం రావడం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆపి వైద్య సహాయం తీసుకోవాలి. గుండె వేగంగా లేదా క్రమం తప్పకుండా కొట్టుకోకపోవడం, ఒక కాలిలో ముఖ్యంగా పిక్క భాగంలో నొప్పి, వాపు, ఎర్రదనం కనిపించడం కూడా నిర్లక్ష్యం చేయకూడని లక్షణాలు. నడిచేటప్పుడు లేదా పరుగెత్తేటప్పుడు కాళ్లలో నొప్పి వచ్చి విశ్రాంతి తీసుకున్నప్పుడు తగ్గితే రక్తనాళాలు సన్నబడడానికి సంకేతం అవుతుంది. ఇతరులతో పోటీపడాలనే ఉద్దేశంతో ఇలాంటి లక్షణాలను పట్టించుకోకుండా పరుగెత్తకూడదు. రన్నింగ్ క్లబ్ నిర్వాహకులకు తెలియజేసి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. రన్నింగ్ క్లబ్‌లు కేవలం స్నేహితులతో సమయం గడిపే వేదికలు మాత్రమే కాదు.

రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండడానికి, గుండె బలంగా పనిచేయడానికి, మనసు ప్రశాంతంగా ఉండడానికి సహాయపడతాయి. ఇప్పటికే గుండె లేదా రక్తనాళాల సమస్యలు ఉన్నవారు మా త్రం వైద్యుల సూచనలను పాటించాలి.

చిన్నపాటి నడకతో మొదలుపెట్టి, క్రమంగా పరుగెత్తడం అలవాటు చేసుకోవడం ఆరోగ్యానికి మంచి మార్గమని నిపుణులు చెబుతున్నారు

డయాబెటిస్ ఉన్నవాళ్లు కార్న్‌ఫ్లేక్స్ తినొద్దా..

తింటే ఏం జరుగుతుంది..!

ఈ మధ్యకాలంలో షుగర్, బీపీ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారినపడే వారి సంఖ్య విపరీతంగా పెరుగుతున్నది. ఒకసారి మధుమేహం వస్తే ఇక దాని నుంచి పూర్తిగా బయటపడటం అసాధ్యం. కానీ కొన్ని ప్రత్యేకమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం ద్వారా వ్యాధిని అదుపులో పెట్టుకోవచ్చు. డయాబెటిస్ బారినపడిన చాలామంది రకరకాల ఆహారపు అలవాట్లతో షుగర్ స్థాయిలను అదుపులో పెట్టుకునే ప్రయత్నం చేస్తుంటారు. ముఖ్యంగా మిల్లెట్స్ షుగర్ నియంత్రణకు బాగా పనిచేస్తాయి.

మధుమేహులు తియ్యని ఆహార పదార్థాల జోలికి అస్సలు వెళ్లరు. అదేవిధంగా రైస్‌ను కూడా ఒక్కపూటకే పరిమితం చేస్తారు. మిల్లెట్స్ డయాబెటిస్ నియంత్రణలో కీలకం కాబట్టి ఎక్కువగా చిరుధాన్యాలతో చేసిన వంటకాలు, రొట్టెలనే తింటుంటారు. జొన్న, సజ్జ, మక్కజొన్న, రాగులు, ఊదలు, కొర్రలు, అవిసెలు, అరికలు వంటి ధాన్యాలతో తయారు చేసిన వంటకాలనే ఎక్కువగా తీసుకుంటారు. అయితే మక్కజొన్న సంబంధిత ఉత్పత్తే అయినా కార్న్ ఫ్లేక్స్ జోలికి వెళ్లరు. ఎందుకంటే అవి షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రమాదకరమట.

అందుకే మధుమేహులు తినకూడని ఆహార పదార్థాల్లో కార్న్ ఫ్లేక్స్ కూడా ఒకటిగా మారిపోయింది. కార్న్‌ఫ్లేక్స్ చూడటానికి ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వాటిని చూడగానే ఎవరికైనా వెంటనే తినాలనే కోరిక కలుగుతుంది. కానీ డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఏ మాత్రం పనికిరావు. వాటిలో గ్లైసిమిక్ ఇండెక్స్ (జీఐ) ఎక్కువగా ఉంటుంది. గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలను తిన్న వెంటనే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు బాగా పెరుగుతాయి. తరచూ గ్లూకోజ్ స్థాయిలు పెరిగితే ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి మధుమేహులు కార్న్ ఫ్లేక్స్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిది



RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

రెమ్యునరేషన్ తక్కువైందని సీత పాత్రను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్.



బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన 'రామాయణం' ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిపోయింది. రూ. 4,000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా గురువారం (నవంబర్ 05) ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే ఈ సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ వచ్చింది. నటీనటుల యాక్టింగ్, నితేష్ తివారీ టేకింగ్ అన్నిటికీ మించి హాలీవుడ్ సినిమాలను తలదన్నేలా విజువల్ ఎఫెక్ట్స్ వెరసి.. నేటి ఆడియెన్స్ కు ఆధునిక హంగులతో రామాయణాన్ని అద్భుతగా చూపించారు. నమిత్ మల్హోత్రాకు చెందిన 'ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్', యష్‌కు చెందిన 'మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్', 'డీఎన్ఈజీ' సంస్థలు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించాయి. రణ్ బీర్, సాయి పల్లవి, యశ్ ల తో పాటు సన్నీ డియోల్, శోభన, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, హరీశ్ ఉత్తమన్, ఫైసల్ మాలిక్, వివేక్ ఒబెరాయ్, కునాల్ కపూర్, ముకేశ్ తివారి, అనుపమ్ ఖేర్, సౌరబ్ సచ్‌దేవ్, రవి దూబే, ఆదినాథ్ కొఠారే, నితీశ్ శర్మ.. ఇలా ఎంతో మంది స్టార్స్ ఈ సినిమాలో నటించారు. కాగా ఈ సినిమాలో రణ్ బీర్ కపూర్ రాముడిగా ఒదిగిపోయారు. అలాగే సీతమ్మ పాత్రలో సాయి పల్లవి అభినయం నెక్ట్స్ లెవెల్ అని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే ఈ రామాయణ సినిమాలో సాయి పల్లవి కంటే ముందు సీత పాత్ర కోసం పలువురు హీరోయిన్లు సంప్రదించారని వార్తలు వచ్చాయి. అయితే వివిధ కారణాలతో వారు ఈ పాత్రను తిరస్కరించారని రూమర్లు వినిపించాయి. అందులో బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ కూడా ఉంది. తాజాగా ఇదే విషయంపై ఆమె పూర్తి క్లారిటీ ఇచ్చింది.కాగా సాయి పల్లవి కంటే ముందే కరీనా కపూర్‌కు సీత పాత్రను ఆఫర్ చేశారని, అయితే ఆమె ఎక్కువ పారితోషికం అడిగారని, అందుకే ఆమెను తీసుకోలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలు పూర్తిగా అబద్ధమని నటి కరీనా స్వయంగా ఖండించింది. సీత పాత్ర కోసం తనకు ఎటువంటి ఆఫర్ రాలేదని కరీనా స్పష్టం చేసింది. అసలు ఈ సినిమా కోసం తనతో ఎలాంటి చర్చలు జరగలేదని కూడా ఆమె పేర్కొంది. తద్వారా రెట్టింపు పారితోషికం డిమాండ్ చేసినందుకే కరీనా కపూర్‌ను సినిమా నుంచి తొలగించారన్న వదంతులలో ఏమాత్రం నిజం లేదని స్పష్టమైంది.కాగా కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి కూడా సీత పాత్ర కోసం ఆడిషన్స్ ఇచ్చింది. అయితే దర్శక నిర్మాతలు ఆమెను సెలెక్ట్ చేయలేదు. ఈ విషయాన్ని శ్రీనిధి శెట్టినే స్వయంగా చెప్పుకొచ్చింది. రామాయణం సినిమా రిలీజ్ మరోసారి ఈ వార్తలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

సీన్ మూవీ రివ్యూ.. అదరగొట్టిన సూర్య.. మైండ్ గేమ్..!



వరుస విజయాలతో జోరు మీదున్న సూర్య.. సీన్ అంటూ ఒకే ఏడాది మూడో సినిమాతో వచ్చేసారు.. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ తెరకెక్కించిన ఈ చిత్రం ఎలా ఉందో పూర్తి రివ్యూలో చూద్దాం..ప్రేమ్ రాజ్ (సూర్య) నేరాలను ఇట్టే పసిగట్టే షెర్లాక్ హోమ్స్ లాంటి తెలివైన పోలీస్ ఆఫీసర్. కానీ అతనికి ఒక పెద్ద బలహీనత ఉంటుంది. అది ఎవరికీ తెలియకుండా ఉండటానికి తను చేస్తున్న పోలీస్ జాబ్‌కు రిజైన్ లెటర్ పంపిస్తాడు ప్రేమ్ రాజ్. కానీ దాన్ని ఒప్పుకోడు ఆయన సుపీరియర్ (లాల్). మరోవైపు ఈశ్వరన్ (నస్లెన్) చాలా తెలివైన సీరియల్ కిల్లర్, అలాగే డబ్బు కోసం హత్యలు చేసే కాంట్రాక్ట్ కిల్లర్. తనకున్న లోపాన్ని పక్కనపెట్టి, అంతటి ప్రమాదకరమైన హంతకుడిని ఈ పోలీస్ ఆఫీసర్ ఎలా పట్టుకున్నాడు.. దానికోసం మాయ (నజ్రియా నజీమ్) ప్రేమ్ రాజ్‌కు ఎలా సాయం చేసింది.. ఈ ఇద్దరి మధ్య ఉన్న రిలేషన్ ఏంటి..? అసలు ప్రేమ్ రాజ్‌కు ఉన్న లోపమేంటి అనేది ఈ చిత్ర ప్రధానాంశం'రోమాంచం', 'ఆవేశం' లాంటి సినిమాలతో హారర్, గ్యాంగ్‌స్టర్ జానర్లకు కొత్త మలుపులు ఇచ్చిన దర్శకుడు జీతూ మాధవన్.. ఇప్పుడు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌ను ఎంచుకుని అందులో కూడా అద్భుతమైన వినోదాన్ని పండించాడు. సీరియల్ కిల్లర్ కాన్సెప్ట్ అనగానే 'రాక్షసన్' లాంటి భయపెట్టే హింసాత్మక దృశ్యాలు ఉంటాయని ఊహిస్తాం. కానీ ఇక్కడ అందుకు పూర్తి భిన్నంగా కామెడీ, మాస్ ఎలిమెంట్స్ జోడించి చాలా కూల్ గా కథను నడిపించాడు. హీరో తన ఇన్వెస్టిగేషన్ కోసం ఎంచుకున్న టీమ్ అంతా ఏదో ఒక లోపం ఉన్నవారే కావడం విశేషం. హీరోయిన్ నజ్రియా ఫహద్‌కు ఒక మైనస్ ఉన్నప్పటికీ, ఆమె హీరోకి కళ్ళులాగా సహాయపడుతుంది. హీరో తల్లిదండ్రులు కూడా వైకల్యంతో బాధపడుతుంటారు. ఈ విభిన్నమైన పాత్రలతోనే దర్యాప్తు సరదాగా సాగుతుంది. దర్శకుడు భారీ సెట్టింగులకు వెళ్లకుండా, కథలో ఎక్కువ భాగాన్ని హీరో ఇంట్లోనే నడిపించాడు. ఈశ్వరన్ నేరాలు చేసే తీరు కూడా చాలా సాధారణంగా ఉన్నప్పటికీ, అది స్క్రీన్ మీద చాలా ఎఫెక్టివ్ గా వర్కౌట్ అయింది. అయితే సినిమా మొదలైన కాసేపు కథ కాస్త నెమ్మదిగా సాగుతుంది, లాల్ కామెడీ సీన్స్ బాగా పండాయి. కానీ ఎప్పుడైతే హీరో బలహీనత రివీల్ అవుతుందో, అక్కడి నుంచి స్క్రీన్ ప్లే ఊపందుకుంటుంది. ఆ తర్వాత కిల్లర్ కు, పోలీసులకు మధ్య జరిగే క్యాట్ అండ్ మౌస్ గేమ్ ప్రేక్షకులను కుర్చీ అంచున కూర్చోబెడుతుంది. అనవసరమైన హంగామా లేకుండానే, హీరో హీరోయిన్ల ఇద్దరికీ విజిల్స్ వేసే రేంజ్ మాస్ ఎలివేషన్స్ ఇవ్వడం కథనంలో మరో ప్లస్ పాయింట్.నటీనటులు:సూర్య ఈ సినిమాలో చాలా రిలాక్స్‌గా కనిపించి తనదైన నటనతో ఆకట్టుకున్నాడు. ఆయన పాత హిట్ సినిమాలు కాక కాక, సింగం, సెవెంత్ సెన్స్, సూర్య సన్నాఫ్ కృష్ణన్ రిఫరెన్సులు అభిమానులను అలరిస్తాయి. కానీ అవి ఎక్కడా అతిగా అనిపించవు. సీరియల్ కిల్లర్ గా నస్లెన్ నటన చాలా కూల్ గా, నేచురల్ గా ఉంది. ఈ కుర్రాడు పూర్తిగా సర్‌ప్రైజింగ్ ప్యాకేజ్. నజ్రియా ఫహద్ తన పాత్రకు పూర్తి న్యాయం చేసింది, ఆమెకు కూడా ఒక అదిరిపోయే మాస్ సీన్ దక్కింది. హీరో తండ్రి పాత్రలో పెదరాయుడు ఫేమ్ ఆనందరాజ్‌తో పాటు మిగతా వారు తమ పరిధి మేర బాగానే నటించారు.క్నికల్ టీంసుషిన్ శ్యామ్‌కు ఇది తొలి తమిళ చిత్రం. సీరియల్ కిల్లర్ సినిమాల్లో ఉండే రెగ్యులర్ లౌడ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ లా కాకుండా, చాలా ప్రశాంతమైన సంగీతాన్ని అందించాడు. అజ్మల్ సబు ఎడిటింగ్

దిల్ మూవీతో వచ్చిన ప్రాఫిట్ అంతా తరుణ్ సినిమాతో పోయింది



ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన సినీ ప్రస్థానంలోని ఒడిదుడుకులను, ముఖ్యంగా తన మొదటి బ్లాక్‌బస్టర్ దిల్ సినిమా విజయం, ఆ లాభాన్ని హీరో తరుణ్ నటించిన నిన్నే ఇష్టపడ్డాను చిత్రం ఎలా హరించివేసిందో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. తొలినాళ్లలో దిల్ రాజు డిస్ట్రిబ్యూటర్‌గా మూడు వరుస ప్లాపులు చవిచూశారు. దీనివల్ల పరిశ్రమలో చేయి మంచిది కాదు అనే సెంటిమెంట్‌తో ఆయనను ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఈ దశలో ఆయన దిల్ సినిమా నిజాం హక్కులను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారు. ఆరు లక్షల రూపాయలు చెల్లించి, మొత్తం 60 లక్షల రూపాయల డీల్‌ను పూర్తి చేయడానికి చాలా మంది ఆఫీసుల చుట్టూ తిరిగారు. అయితే ఆయన గత రికార్డు, సినిమా కాన్సెప్ట్‌రంగా ఎవరూ పెట్టుబడి పెట్టడానికి ముందుకు రాలేదు. ఇలాంటి సమయంలో, సినీ దిగ్గజం ఎం.ఎస్. రెడ్డి (తలంబాలు, ఆఫుతి, అంకుశం వంటి చిత్రాల నిర్మాత) ఒక మీడియేటర్ ద్వారా దిల్ రాజును సంప్రదించారు. ఎం.ఎస్. రెడ్డి భాగస్వామ్యం అదగడం దిల్ రాజుకు ఆశ్చర్యాన్ని, సంతోషాన్ని కలిగించింది. హైదరాబాద్‌లో జరిగిన చర్చల అనంతరం, ఎం.ఎస్. రెడ్డి దిల్ సినిమాలో 50% వాటా తీసుకునేందుకు అంగీకరించారు. దిల్ రాజు చెల్లించిన ఆరు లక్షల రూపాయలకు అదనంగా, ఎం.ఎస్. రెడ్డి మరో ఆరు లక్షలు చెల్లించి, వారి భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత దిల్ రాజుతో కలిసి చెన్నై వెళ్లి, సుబ్రమణ్యేశ్వర ఫిలిమ్స్ పేరు మీద అగ్రిమెంట్‌ను పూర్తి చేయించారు.దిల్ చిత్రం

వామ్మో.. ఈ టాలీవుడ్ హీరోయిన్ మాములోడు కాదు



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి అతుల్య చంద్ర. మలయాళం, తెలుగులో పలు చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఈ హీరోయిన్ ఒక సంచలన కేసులో చిక్కుకోవడం సినీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. కొచ్చికి చెందిన ఒక వైద్యుడిని బెదిరించి, దోపిడీకి పాల్పడిందట. ఆమె పై వచ్చిన ఈ తీవ్ర ఆరోపణల నేపథ్యంలో కేరళ పోలీసులు ఆమెను అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ వార్త ప్రస్తుతం టాలీవుడ్ , మలయాళ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సమాచారం ప్రకారం.. కొచ్చిలోని ఒక ప్రముఖ వైద్యుడిని లక్ష్యంగా చేసుకుని ఈ రాబరీ జరిగినట్లు తెలుస్తోంది.కేరళలోని కొచ్చిలో అతుల్య చంద్ర.. నటుడు, నిర్మాత బిబిన్ పెరుంబిల్లితో కలిసి సోమవారం తన అపార్ట్ మెంట్ నుంచి స్థానిక వైద్యుడికి ఫోన్ చేసింది. తన బంధువుకు అత్యవసర వైద్యసాయం అందించేందుకు ఇంటికి రావాలని ఆయనను పిలిచింది. ఉదయం ఆరున్నరకు డాక్టర్ వాళ్ల ఫ్లాట్ కు వెళ్లేసరికి అక్కడ దాదాపు 12 మంది యువతి యువకులు ఉన్నారు. అందరూ కలిసి సదరు డాక్టర్ పై దాడి చేసి అతడి దగ్గరున్న నగదు, ఫోన్, వాచ్, వైర్ లెస్ ఇయర్ ఫోన్స్ లాక్కున్నారు. ఇదంతా పోలీసులకు చెబితే వైద్యం కోసం వచ్చి మ బంధువుపై అత్యాచారానికి ప్రయత్నించావని కేసు పెడతామి బెదిరించారు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధిత డాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన కొచ్చి పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, ఆధారాల ఆధారంగా అతుల్య చంద్రతో పాటు ఆమెతో ఉన్న అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. బాధితుడి నుంచి భారీ మొత్తంలో నగదు లేదా విలువైన వస్తువులను బెదిరించి గుంజినట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.శ్రీసింహా కోడూరి కథానాయకుడిగా పరిచయమైన క్రైమ్ హాస్య చిత్రం 'మత్తు వదలరా' లో అతుల్య చంద్ర ఒక కీలకమైన పాత్రలో కనిపించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమాలో తన్న మలయాళ ప్రాజెక్టులలోనూ నటించారు. సినీ కెరీర్ ఆశాజనకంగా సాగుతున్న సమయంలోనే ఆమె ఇలాంటి నేరపూరిత ఉదంతంలో అరెస్ట్ కావడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని, దోపిడీ వెనుక ఉన్న అసలు కారణాలు ,ఇతర వ్యక్తుల ప్రమేయంపై విచారిస్తున్నామని కేరళ పోలీసులు స్పష్టం చేశారు.

వాళ్లు నాశనం అవ్వాలనే కోరుకుంటా..



జబర్దస్త్ కామెడీ షో ద్వారా బుల్లితెరపై విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్నాడు చలాకీ చంటి. ఆ తర్వాత సినిమాల్లో హాస్య నటుడిగా కనిపించిన చంటి.. ఇప్పుడు అంతగా మూవీస్ చేయడం లేదు. ఇదిలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో నటుడు చలాకీ చంటి మాట్లాడుతూ తన జీవితంలోని బాధలు, మోసాలు, సినీ పరిశ్రమలో ఎదురైన అనుభవాలపై తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. "నా ఎదుగుదలను అడ్డుకున్నవారు, నాకు జరగాల్సిన సమయాల్లో అవకాశాలు ఆగిపోవడానికి ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ కారణమైన ప్రతి ఒక్కడూ సర్వనాశనం అయిపోవాలి" అని ఆగ్రహంగా, శాపనార్థం చేస్తూ మాట్లాడారు. తన కడుపుమండితోనే ఈ మాటలు చెబుతున్నానని, ఎదుటివారికి చెడు కోరుకోవద్దు అని చెప్పడం తప్పు అని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తన చెడును కోరుకున్నప్పుడు తాను ఎందుకు వారి చెడును కోరుకోకూడదని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం మానవ సహజ స్వభావమని, "నేను బాగుంటేనే నువ్వు బాగుండాలని కోరుకుంటా, నేను నాశనం అవ్వడానికి కారణమైనవాడు నాశనం అవ్వాలి" అని ఆయన స్పష్టం చేశారు.తన సినీ ప్రయాణంలో ఎదురైన కష్టాలు, ముఖ్యంగా ఇండస్ట్రీలో తనకు "ఈగో" ఉందనే అపవాదుపై చంటి వివరణ ఇచ్చారు. ఒక ఆర్టిస్టుగా ప్రతిసారీ వంగి వంగి రావడం సాధ్యం కాదని, అది కొందరికి నచ్చకపోవచ్చని అన్నారు. కో-డైరెక్టర్లు లేదా ఇతర టీమ్ సభ్యులు తమకు నచ్చకపోతే అవకాశాలను ఎలా అడ్డుకుంటారో తెలిపారు. "నెంబర్ రాసుకున్నాను భయ్యా, తొందరగా ఫోన్ వస్తుంది" అని చెప్పి, ఆ అవకాశాన్ని వేరొకరికి ఎలా కట్టబెడతారో ఆయన ఉదాహరణలతో చెప్పారు. కో-డైరెక్టర్ లేదా టీమ్ సభ్యులకు తనను నచ్చకపోతే, లేదా వారికీ వేరొకరితో వంద రకాల లావాదేవీలు ఉంటే తన స్థానంలో వేరొకరిని తీసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త డైరెక్టర్లతో పని చేసేటప్పుడు ఎదురయ్యే సమస్యలను చలాకీ చంటి ప్రస్తావించారు. తనకు ఏజ్ తక్కువ ఉన్నా, తన తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చి హిట్ కొట్టి డైరెక్టర్లు అయినవారు కొంతమంది అన్న అని పిలుస్తారని, మరికొందరు "అన్న వద్దన్నా, పేరుతో పిలవండి" అని అంటారని చెప్పారు. అలా పేరుతో పిలిచినప్పుడు, పక్కన ఉన్న టీమ్ సభ్యులకు అది నచ్చక, తన పాత్రను తీసేసిన సంఘటనను వివరించారు. "ఒక దర్శకుడి తండ్రి పక్కన నుంచుని సిగరెట్ తాగినందుకు నా పాత్రను తీసేశారు. ఆయన డైరెక్టర్ తండ్రి అని నాకు తెలిస్తే నేను అక్కడ ఉండను కదా" అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు తనకే కాకుండా చాలా మంది ఆర్టిస్టులకు ఎదురవుతాయని ఆయన అన్నారు.

ప్రతి రోజూ బెండకాయ కూర ఉండాల్సిందే



అక్కినేని నాగార్జున ఎప్పుడూ యంగ్‌గా, ఫిట్‌గా కనిపించడానికి గల కారణాలను ఆయన వ్యక్తిగత మేకప్ మ్యాన్ చంద్ర ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. నాగార్జున కేవలం తన రిచ్‌నెస్‌తో కాకుండా, తన క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శరీర నిర్వహణతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని చంద్ర తెలిపారు. నాగార్జున వారంలో ఐదు రోజులు సాధారణ ఆహారాన్ని మితంగా తీసుకుంటారు. ఉదాహరణకు, అల్పాహారంగా ఒక ఇడ్లీ లేదా ఒక వడ, ఒక గారె మాత్రమే తింటారు. ఆయనకు ఆకలి వేస్తేనే తింటారని, ఆకలి లేనిది ఎప్పుడూ ఆహారం తీసుకోరని చంద్ర స్పష్టం చేశారు. చాలామందిలాగా ఆకలి ఉన్నా లేకపోయినా ఎవరో పెడితే తినే అలవాటు ఆయనకు లేదని పేర్కొన్నారు. ప్రతిరోజూ బెండకాయ కూర ఉండాలి. హాట్ చిప్స్, రసం, ఒక అరటిపండు కూడా తప్పనిసరి. అన్నం విషయానికి వస్తే, ఆయన మన సాధారణ బియ్యంతో వండిన అన్నం తినరని అన్నారు. పాత రోజుల్లో ఉండే తవుడు తీయని దంపుడు బియ్యం అన్నాన్ని మాత్రమే తింటారు. ఈ అన్నం చాలా మెత్తగా, ముద్దలాగా ఉండాలని ఆయనకు ఇష్టమని చంద్ర వివరించారు. ఈ నాలుగు రకాలు కంపల్సరీగా ఉంటాయి, కానీ అన్నీ తక్కువ

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224